సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం
e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 15 సెప్టెంబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 214

ప్రభుత్వం నుంచి
## ప్రాణభయం ఉంది
చంద్రబాబును కలిసిన కానిస్టేబుల్ ప్రకాష్



6

# జాబ్ ఎక్కడ జగన్?



- ప్రతిఏటా జాబ్ క్యాలండర్ హామీ ఏమైంది?
- 2.30లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీచేస్తారు?
- జాబ్ లెస్ క్యాలెండర్ తో మడమ తిప్పలేదా?
- ఇంకా ఎంతకాలం ఈ దాగుడు మూతలు?

అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారు. అధికారంలోకి వచ్చాక జాబ్‌లెస్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మూడేళ్లకు 10,143 ఉద్యోగాలంతో ఒకేఒక జాబ్ లెస్ క్యాలండర్ ను విడుదల చేసి నిరుద్యోగులను తీవ్ర నిరాశ, నిస్పృహల్లోకి నెట్టారు.

5

జాతీయం

మినీ బస్సు లోయలోపడి
## 11 మంది మృతి



8

## మూడు రాజధానులపై అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?





6

అంతర్జాతీయం

బ్రిటన్ పార్లమెంట్ ఆవరణలో
## క్వీన్ ఎలిజిబెత్ పార్థివదేహం



9

# ఎవరు దొంగ... ఎవరు దొర?



- వందలాది ఎకరాల ఎసైన్డ్ భూములు దోచిందెవరు?
- ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసుపెట్టిందెవరు?
- దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్‌రెడ్డి వైఖరి

4



రాష్ట్రంలో రాజధాని భూముల విషయంలో కుంభకోణం జరిగిందంటూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హడావిడి చేస్తున్న తీరుచూస్తే దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉంది. ప్రపంచంలో అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ ద్వారా ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సాకారం చేసేందుకు చంద్రబాబునాయుడు చేసిన ప్రయత్నాన్ని వైసిపి ప్రభుత్వం తప్పుబడుతూ ఎదురుదాడి చేయడం వెనుక మర్మమేమిటో 5కోట్ల ఆంధ్రులు ఇప్పటికే గుర్తించారు. ఎవరినైనా ఒకసారి మోసపోతారు కానీ... పదేపదే మోసపోరన్న సత్యనాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలుసుకోవాలి.

- గురజాల మాల్యాద్రి, చైర్మన్, టిడిపి నాలెడ్జి సెంటర్

# మహాపురుషుడి మైలురాళ్లు



## పులిచింతల

ప్రకాశం, గుంటూరు, కృష్ణా. పశ్చిమ గోదావరి జిల్లాలలో విస్తరించి ఉన్న13 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి 13 జనవరి 1988 లో పులిచింతలకు శంకుస్థాపన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## శ్రమదానం

రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ రోడ్ల మరమ్మత్తులు, పంట కాలువలు, చెరువులు పూడికతీత, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలకు 1996 జనవరిలో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

"స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టేవాళ్ళకు, ప్రజలను మోసం చేసే నాయకులకు ఏనాటికైనా పతనం తప్పదు"



#100YearsOfNTR #NTRLivesOn

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 07-11-2017

స్థలం : కడప జిల్లా, ఎర్రగుంట

హామీ : ప్రజా మేనిఫెస్టోతో పాలన చేస్తా

**92** 95% హామీల అమలు అంటే ఇదేనా?



ప్రజా మేనిఫెస్టోతో పాలన చేస్తా..

## వచ్చేది మేమే!

**నేడు** ప్రజా మేనిఫెస్టోతో పాలన చేస్తానని హామీ ఇచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట తప్పి మడమ తిప్పారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# ఎవరు దొంగ... ఎవరు దొర?

- వందలాది ఎకరాల ఎసైన్డ్ భూములు దోచిందెవరు?
- ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసుపెట్టిందెవరు?
- దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ రెడ్డి వైఖరి
- వేలాదిఎకరాల దళితుల భూమి లాక్కున్నది ఎవరు?




(గురజాల మాల్యాద్రి, ఛైర్మన్, టిడిపి నాలెడ్జి సెంటర్)

రాష్ట్రంలో రాజధాని భూముల విషయంలో కుంభకోణం జరిగిందంటూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హడావిడి చేస్తున్న తీరుచూస్తే దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉంది. ప్రపంచంలో అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ ద్వారా ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సాకారం చేసేందుకు చంద్రబాబు నాయుడు చేసిన ప్రయత్నాన్ని వైసిపి ప్రభుత్వం తప్పుబడుతూ ఎదురుదాడి చేయడం వెనుక మర్మమేమిటో 5కోట్ల ఆంధ్రులు ఇప్పటికే గుర్తించారు. ఎవరినైనా ఒకసారి మోసపోతారు కానీ...పదేపదే మోసపోరన్న సత్యాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలుసుకోవాలి.

## అసైన్డ్ భూములకు ప్యాకేజి ఇవ్వడమే నేరమా?

జీవో41 ద్వారా అసైన్‌మెంట్‌దారులకు లాండ్ పూలింగ్ ప్యాకేజీ ఇచ్చినందుకు చంద్రబాబు నేరస్థుడైతే,జీవో నెం.72ద్వారా విశాఖలో అసైనీలకు లాండ్ పూలింగ్ ప్యాకేజీ ఇచ్చిన జగన్‌రెడ్డి కూడా నేరస్థుడే. అమరావతిలో 500ఎకరాలు అసైన్‌మెంట్ భూములు చంద్రబాబు రాష్ట్ర రాజధానికి తీసుకుంటే, విశాఖలో జగన్‌రెడ్డి 2500ఎకరాల అసైన్‌మెంట్ భూములు అమ్మకానికి తీసుకోవడం పెద్ద నేరం కాదా? లేపాక్షి, వాన్ పిక్ లాంటి ప్రైవేటు సంస్థలకు అసైన్ మెంటు భూములు కట్టబెట్టడం జగన్‌కుటుంబం నేరం కాదా?

జీవో నెం.41 ద్వారా దళితులకు భూమిపై హక్కు కల్పించడం నేరమా? దళితులు, బడుగువర్గాల అసైన్‌మెంట్ భూములకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించడం ఏ రకంగానూ నేరం కాదు. పైగా సామాజిక న్యాయం చేకూర్చడం అవుతుంది ల్యాండ్‌పూలింగ్ పాలసీని క్యాబినెట్ ఆమోదించి, దాని అమలుకు జీవో నెం.1 విడుదల చేసింది. అసైన్‌మెంట్ రైతులకు రెసిడెన్షియల్ కోటాలో 800 చ.గ.లతోపాటు కమర్షియల్ ప్లాటు 100 చ.గ., జరీబు రైతులకు 800 చ.గ.లతోపాటు కమర్షియల్ 200చ.గ. కేటాయించారు. వార్షిక కౌలు నిర్ణయించారు. రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించారు. దీనిపై దళిత,బడుగువర్గాల రైతులు ఈ ప్యాకేజీని మరింత పెంచాలని విజ్ఞప్తిచేశారు. అలాగే పిల్లల చదువు తదితర అవసరాలకు తమకు కేటాయించిన ప్లాట్లలో అవసరమైన మేరకు అమ్ముకొనే హక్కు కల్పించమన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని బ్రతుకుతున్న ఆక్రమణదారులు కూడా తమ భూమిని తీసుకుంటే ఎలా బ్రతకాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని, 2013 ల్యాండ్ అక్విజిషన్ చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని వీరికి కూడా న్యాయం చేకూరుస్తూ జీవో నెం.1కి కొనసాగింపుగా జీవో.41 విడుదల చేయడమైంది. దీని ప్రకారం భూ యజమానులుగా వున్న దళితులు, శివాయిజమేదారులు,భూమి సాగుదారుల పేరుతో ప్లాట్లను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడమైంది. రిజిస్ట్రేషన్‌కు ముందు ఒకవేళ ఎవరైనా అసైన్‌మెంట్ భూములను కొనుగోలు చేసివున్నావారి పేరుతో ప్రభుత్వం వారికి రిజిస్ట్రేషన్ చేయలేదు. అసైన్‌మెంట్‌దారులైన దళితులు, బడుగుల పేర్లతోనే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసింది. ఇందులో చట్ట వ్యతిరేకత ఏమున్నది?

## జి.ఓ నెం.41పై తప్పుడు ప్రచారం

అసైన్డ్ భూములు కొన్న అగ్ర కులస్తులకు చంద్రబాబు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని, అది నేరమని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. భూయజమానులైన దళితులు, బడుగు వర్గాలకు మాత్రమే ప్రభుత్వం ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చింది. ఇది పూర్తిగా చట్ట సమ్మతం. దళిత, బడుగులకు లబ్ధి చేకూర్చిన విధానం.జీవో నెం.41కి కేబినెట్ ఆమోదం లేదని, అది చట్టవ్యతిరేకమని మరో దుష్ప్రచారం చేస్తున్నారు. జీవో నెం.1కి కేబినెట్ ఆమోదం ఉన్నది. జీవో నెం. 41 కూడా జీవో1 కొనసాగింపు మాత్రమే. జీవో 41 లాగే జగన్‌రెడ్డి ప్రభుత్వం విశాఖలో అసైన్‌మెంట్ భూములు తీసుకోవడానికి 2020జనవరి 25న జీవో 72 విడుదల చేసింది. ఈజీవోకు కేబినెట్ ఆమోదం లేదు.

## దళితుల భూములు కబ్జాచేసిందెవరు?

దళిత ద్రోహులెవరు? వేలాది అసైన్‌మెంట్ భూములు స్వాహా చేసిందెవరు?ఇడుపుల పాయతో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో 700ఎకరాలకు పైగా జగన్‌రెడ్డి కుటుంబం అసైన్‌మెంట్ భూములను కబ్జాచేసి అనుభవించింది. ఈ నేరాల నుండి శిక్ష తప్పించుకునేందుకు జగన్‌రెడ్డి తండ్రి 2007లో ఏపీ అసైన్‌మెంట్(పీఓటి)యాక్ట్ 1977 సెక్షన్ 7(1)కు సవరణ చేసి దళితులకు అన్యాయం చేశారు. రైత్వారీ పట్టాదారు హక్కువలె దళిత అసైన్‌మెంట్‌దారులకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పిస్తూ చంద్రబాబు ఇచ్చిన జీవో 41ను నీరుగారుస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం జీవో 44విడుదల చేసి రిజిస్ట్రేషన్ హక్కును రద్దు చేసి,దళితుల హక్కు కాలరాశారు. అంటే చంద్రబాబు తాత్కాలిక ఉద్యోగులు పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తూ ప్రమోషన్ ఇస్తే, జగన్‌రెడ్డి వారిని తిరిగి తాత్కాలిక ఉద్యోగులుగా మార్చి డీప్రమోట్ చేసి నట్లుగా ఉన్నది జీవో 44. ఇది దళిత ద్రోహం కాదా?

2019 ఫిబ్రవరిలో చంద్రబాబు ప్రభుత్వం అసైన్‌మెంట్ చట్టానికి సవరణచేసి 2019జనవరికి ముందు వున్న అసైన్‌మెంట్ పట్టాదారులకు రెగ్యులర్ పట్టాలు ఇచ్చే చట్టం చేసింది. దీన్ని కొనసాగించి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, ఇతరవర్గాల అసైన్‌మెంట్ భూములకు జగన్‌రెడ్డి ప్రభుత్వం రెగ్యులర్‌పట్టాలు ఇవ్వకపోగా,ఈ భూముల్ని సోలార్ కంపెనీలకు కట్టబెడుతూ 2020 నవంబర్ 7న జీవో నెం.25ను విడుదలచేయడం దళిత, బడుగులకు ద్రోహం చేయడం కాదా?

## వేలాదిఎకరాల దళితుల భూమి లాక్కున్నది ఎవరు?

సెంటు పట్టా పేరుతోను, ఇతరత్రా ప్రభుత్వం దాదాపు 10 వేల ఎకరాల అసైన్‌మెంట్ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకొన్నది. జగన్‌రెడ్డి తండ్రి 104 సెజ్‌లకు వేలాది ఎకరాల అసైన్‌మెంట్ భూములను ధారాదత్తం చేశారు. నామమాత్ర పరిహారం మాత్రమే ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం 5 కోట్ల ఆంధ్రుల రాజధాని కోసం 500ఎకరాల అసైన్‌మెంట్ భూములను తీసుకొని వారికి పట్టాదారులతో పాటు కుడి ఎడమగా పరిహారంగా ప్లాట్లు కేటాయించి, వాటికి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించింది. దీన్ని వైకాపా నేతలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారు. దొంగే దొంగ దొంగ అని అరచినట్లుగా చంద్రబాబుకు నేరం అంటకడుతున్నారు.

(మిగతా వివరాలు 6వ పేజీలో)

## దళితుల భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించింది ఎవరు?

అసైన్‌మెంట్ భూములకు రిజిస్ట్రేషన్‌హక్కు కల్పించమని రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నారు. డిమాండ్‌చేస్తున్నారు.పేదల్లోని ఈన్యాయమైన వాంఛను గౌరవించి చంద్రబాబు ప్రభుత్వం 2015జీవో1 విడుదలచేసింది. 2016లో దాన్ని జీవో నెం.41 ద్వారా మంత్రి పరిపుష్టం చేసింది. 2019లో ఏపీ అసైన్‌మెంట్(పీఓటి) యాక్ట్ 1977కు సవరణలుచేసి 2019ఫిబ్రవరి నెలకుముందు ఉన్న అసైన్‌మెంట్ భూములకు రిజిస్ట్రేషన్ హక్కులుకల్పించింది.

ఏ రైతు ఈ జీవోలకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లలేదు. వైసీపీ కూడా కోర్టులో సవాల్ చేయలేదు. ఆరేళ్ల తరువాత ఇప్పుడు కోడిగుడ్డుపై ఈకలు పెరికే పని చేస్తున్నారు. జీవోలను వక్రీకరిస్తున్నారు. పేదలకు మేలు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీమంత్రి నారాయణ, నాటి గుంటూరు జిల్లా యువ దళిత ఐఏఎస్ అధికారి కాంతీలాల్‌దండే పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. అట్రాసిటీ చట్టాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వంతన స్వార్థప్రయోజనాలకు, రాజకీయ కక్షసాధింపులకు దుర్వినియోగం చేస్తున్నది. ఇది దళిత విద్రోహ చర్య. స్థానిక ఎన్నికల్లో అక్రమ మార్గంలో పొందిన గెలుపుతో అధికార దుర్వినియోగం లక్ష్మణరేఖ దాటుతున్నది.

# జాబ్ ఎక్కడ జగన్?

- ప్రతిఏటా జాబ్ క్యాలండర్ హామీ ఏమైంది?
- 2.30లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీచేస్తారు?
- జాబ్ లెస్ క్యాలెండర్ తో మడమ తిప్పలేదా?
- ఇంకా ఎంతకాలం ఈ దాగుడు మూతలు?

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారు. అధికారంలోకి వచ్చాక జాబ్‌లెస్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మూడేళ్లకు 10,143 ఉద్యోగాలతో ఒకేఒక జాబ్ లెస్ క్యాలండర్‌ను విడుదల చేసి నిరుద్యోగులను తీవ్ర నిరాశ, నిస్పృహల్లోకి నెట్టారు. 1994 - 2004 మధ్య మరియు 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 7డీస్సీలు నిర్వహించి మొత్తం లక్షా 70వేల నియామకాలు భర్తీ చేయడమైనది. ఇందులో రిజర్వేషన్ ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ యువత భారీగా ఉద్యోగాలు పొందారు. కానీ ప్రతి ఏటా మెగాడీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చి మూడున్నరేళ్లయినా జగన్‌రెడ్డి ప్రభుత్వం కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. 50 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలున్నాయి. డీఎస్సీ నిర్వహించక పోవటం అంటే సామాజిక న్యాయాన్ని మంట గలపడమే.

ప్రతి ఏటా పోలీసుశాఖలో 6వేల ఉద్యోగాలిస్తానన్న జగన్‌రెడ్డి ఆ శాఖలో సుమారు 20వేలకు పైగా ఖాళీలున్నా కనీసం ఒక్క కానిస్టేబుల్ పోస్టు కూడా భర్తీచేయలేదు. తమ అస్మదీయులను అందలం ఎక్కించటం కోసం గ్రూప్-1 మెయిన్స్‌లో అక్రమాలకు తెర తీశారు. కొన్నేళ్ల నుంచి ప్రశ్నల వారీగా శాస్త్రీయ పద్ధతిలో మూల్యాంకనం జరుగుతోంది, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రశ్నాపత్రాల వారీగా అది కూడా డిజిటల్ మూల్యాంకనం చేయాలని గుట్టు చప్పుడు కాకుండా నిర్ణయం తీసుకున్నారు. మూల్యాకనంలో తప్పు జరగకపోతే మూల్యాకనం పేపర్లు అభ్యర్థులు ఇవ్వమంటే ఎందుకివ్వలేదు? గ్రూప్-1లో అర్హతసాధించని ఆరుగురు అభ్యర్థులు సివిల్స్‌లో దేశంలోనే టాప్‌ర్యాంకులు కొట్టారంటే.. జగన్ రెడ్డి అవినీతి బట్టబయలవుతోంది. సివిల్స్‌లో ఎంపికపైన ప్రతిభావంతులు ఏపీపీఎస్సీకి ఎలా అనర్హులయ్యారు?

### టీడీపీ 5 ఏళ్ల పాలనలో 10 లక్షల ఉద్యోగాలు

టీడీపీ 5 ఏళ్ల పాలనలో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

### నిరుద్యోగ భృతి

చంద్రన్న ప్రభుత్వం ప్రతి నెలా 6 లక్షల మంది యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చింది. జగన్‌రెడ్డి



ప్రభుత్వం నిరుద్యోగ భృతి రద్దు చేసింది.

### డ్రగ్స్‌తో యువత నిర్వీర్యం

రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ విజయవాడకు తరలిస్తూ గుజరాత్ ముంద్రా పోర్టులో పట్టుబడ్డాయి. దీని మూలాలు కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దగ్గర తేలాయి. గంజాయి వ్యాపారంలో కింగ్ పిన్ గా అనంతబాబుకు జగన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఇచ్చి గంజాయి వ్యాపారాన్ని ప్రోత్సహించారు. రూ.10 వేల కోట్ల గంజాయి వ్యాపారం జరుగుతోంది. గంజాయి దేశంలో ఎక్కడ పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలోనే పట్టుబడుతున్నాయి.

మద్యం మాఫియాగా మారి రూ.25వేలకోట్ల దోపిడి చేస్తున్నారు. మద్యం, గంజాయి, హెరాయిన్ యథేచ్ఛగా సరఫరా చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నారు. సిఎంఐఈ (సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎంప్లాయ్‌మెంట్) రిపోర్టు ప్రకారం ఏపీలో నిరుద్యోగ రేటు ఇలా ఉంది.

**టీడీపీ పాలనలో...**

2019 జూన్ నాటికి 3.3%

**వైసీపీ పాలనలో...**

2019 జూన్ నాటికి 3.3%

2022 ఆగస్టు నాటికి 6.0%

- టీడీపీ అధికారంలోకి వచ్చే నాటికి 17.9% ఉండగా, టీడీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల నిరుద్యోగ శాతం 3.3%కి తగ్గింది. జగన్‌రెడ్డి అనుసరించిన విధానం వల్ల నిరుద్యోగ శాతం 3.3% నుండి 2020 ఆగస్టు నాటికి 6%కి పెరిగింది.

### అమరావతిపై దాడి - కోల్పోయిన ఉద్యోగాలు

ప్రభుత్వ అసంబద్ధమైన విధానాల కారణంగా అమరావతిలో నెలకొల్పాలని భావించిన 2లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో 60వేల ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. అమరావతి సింగపూర్ అంకుర పరిశ్రమల ప్రాజెక్టు నిర్మాణం అయ్యి ఉంటే రెండున్నర లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి, 10లక్షల మందికి పరోక్ష ఉపాధి లభించి ఉండేది. ఈ ప్రాజెక్టును జగన్‌రెడ్డి రద్దు చేశారు. చంద్రబాబునాయుడు సైబరాబాద్ నిర్మించడం ద్వారా ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గాల 13 లక్షల యువతకు ఉపాధి కల్పించారు. జగన్‌రెడ్డి కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాగాపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్‌ను నాశనం చేశారు.

### ప్రత్యేక హోదాతోనే ఉద్యోగాల విప్లవం - జగన్

కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తెస్తానన్నాడు. అధికారంలోకి వచ్చి మెడలు వంచి కేసుల మాఫీ కోసం ప్రత్యేక హోదాని తాకట్టు పెట్టారు. ఉన్న 31మంది ఎంపీలు రాజీనామా చేస్తే ప్రత్యేక హోదా రాదా? రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రత్యేక హోదా షరతు పెట్టకుండా ఎందుకు మద్దతిచ్చారు?

### సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు - స్వయం ఉపాధిపై గొడ్డలి వేటు

రూ. 34,685 కోట్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి స్వయం ఉపాధిని నాశనం చేశారు.

| | |
|---|---|
| బిసిల సబ్ ప్లాన్ నిధులు | రూ. 26,000 కోట్లు |
| ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు | రూ. 6,324 కోట్లు |
| ఎస్టీల నిధులు | రూ. 878 కోట్లు |
| మైనారిటీల నిధులు | రూ. 1,483 కోట్లు |
| మొత్తం | రూ. 34,685 కోట్లు |

### సబ్ ప్లాన్ ద్వారా టీడీపీ కల్పించిన స్వయం ఉపాధి

కార్పొరేషన్ల సబ్సిడీ, బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి

| | |
|---|---|
| ఎస్సీ | 90,000 మందికి |
| బీసీ | 70,900 మందికి |
| కాపు | 42,000 మందికి |
| మైనారిటీ | 13,022 మందికి |
| బ్రాహ్మణ | 11,107 మందికి |

వాస్తవాలను మరుగున పెట్టి చైతన్యవంతులైన నిరుద్యోగ యువతను ఎంతోకాలం మోసం చేయలేరు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.3లక్షల ప్రభుత్వోద్యోగాలను తక్షణమే భర్తీచేసి నిరుద్యోగుల ఆత్మహత్యలను నివారించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది.

# రాజధాని అమరావతిని అంగుళం కూడా కదల్చలేరు

**తెనాలి:** ప్రభుత్వం కుయుక్తులు పన్ని ఎన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి రైతులు భరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు. అమరావతి రైతుల త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. న్యాయం కోసం చేస్తున్న ఉద్యమం 1000 రోజులు దాటినా ఈ మొండి ప్రభుత్వం కళ్లు తెరవడం లేదు. మహా పాదయాత్ర మూడవరోజు తెనాలిలో మాజీ మంత్రి దేవినేని ఉమా. ప్రజా రాజధాని అమరావతి రక్షణ కోసం రైతులు మహిళలు చేపట్టిన మహా పాదయాత్రలో మూడవ రోజున తెనాలిలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. రాజధాని అమరావతిని అంగుళం కూడా కదల్చలేరని.. ప్రభుత్వం కుయుక్తులు పన్ని ఎన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి రైతులు భరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. రైతుల త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని.. న్యాయం కోసం చేస్తున్న ఉద్యమం వెయ్యి రోజులు దాటినా ఈ మొండి ప్రభుత్వం ఇంకా కళ్ళు తెరవడంలేదని దుయ్యబట్టారు.

# ఎవరు దొంగ... ఎవరు దొర?

## సిఐడి తప్పుడు కేసులు నిలుస్తాయా?

సీఐడి చేత నమోదు చేయించిన కేసులు న్యాయస్థానాల ముందు అపహాస్యం కాక తప్పదు. ఇప్పటికే ఇన్‌సైడర్ ట్రేడింగ్ పేరుతో అమరావతిలో భూములు కొనుగోలు చేసిన యజమానులపై సీఐడి చేత పెట్టించిన కేసును హైకోర్టు న్యాయమూర్తి గౌరవ మానవేంద్రరాయ్‌గారి కోర్టు కొట్టివేసింది. సీఐడి పెట్టిన ఐపీసీ సెక్షన్లు చెల్లవని హైకోర్టు తీర్పు పేరా 131, 132లో క్రింది విధంగా వ్యాఖ్యానించింది: 'పిటీషనర్లు రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన హక్కు ద్వారా ఆస్తి కొనుగోలు చేశారు. కాబట్టి ఇటువంటి ప్రయివేటు అమ్మకపు లావాదేవాలను నేరపూరితం చేయలేము. ఐపీసీ 420, 406, 409 మరియు 120బి సెక్షన్ల ప్రకారం పిటీషనర్లు శిక్షార్హులు కాదు... కాబట్టి ఈ కేసు ఏ పరిస్థితుల్లోను చట్టబద్ధంగా నిలబడదు... క్రిమినల్ చట్టం అన్ని సెక్షన్లకు, ప్రాథమిక సిద్ధాంతాలకు ఇది స్పష్టంగా వ్యతిరేకం. ఇది సీఆర్‌పీసీ సెక్షన్ 482 క్రింద, దాని స్వాభావిక అధికారాలను ఉపయోగించుకోవడంలో ఈ న్యాయస్థానం జోక్యం చట్ట ప్రక్రియ దుర్వినియోగానికి సమానం... పైన పేర్కొన్న వాటి దృష్ట్యా కేసు వాస్తవాలు, పరిస్థితుల్లో తీర్మానం ఏమిటంటే, ఆరోపించిన నేరాలకు పిటీషనర్లపై ప్రాసిక్యూషన్ నిలిపివేసి దాన్ని రద్దు చేయాలి' అని కోర్టు సీఐడిని ఆదేశించింది.

## ఆరేళ్ల క్రితం జీఓపై ఇప్పుడు కేసా?

ఆరేళ్ల క్రిందట జీవోపై ఇప్పుడెందుకు కేసు పెట్టారు?అమరావతి రాజధాని తరలింపుపై ప్రజల దృష్టి మరలించడానికి చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారు. అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని సీఐడి చేత పెట్టించిన అక్రమ కేసుల్ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై వైసీపీ చేసింది దుష్ప్రచారమని బట్టబయలైంది. మరో రూపంలో ఈ దుష్ప్రచారం కొనసాగించడానికి వైకాపా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేత తప్పుడు ఫిర్యాదు చేయించుకుని అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రిపై అట్రాసిటీ కేసు పెట్టారు. మాజీ మంత్రి నారాయణ కార్యాలయాలపై, నివాసాలపై వారెంట్ లేకుండా దాడులు చేస్తున్నారు. జగన్‌రెడ్డి పై 43 వేల కోట్ల అక్రమ ఆస్తులు, వగైరాలకు సంబంధించి 36 కేసులున్నవి. ఎన్నికల అఫిడవిట్‌లో కూడా ఆయన రాశారు. తన బురదను చంద్రబాబుకు కూడా పూసి తన నేర తీవ్రత నుండి ప్రజల దృష్టి మళ్ళించడానికి అక్రమ కేసులు పెడుతున్నారు. పోర్టులు, భూముల కబ్జా, మద్యం కుంభకోణాలు, ఇసుక మాఫియాతోపాటు గనుల కుంభకోణాలు, సోలార్ కుంభకోణాలు తదితర ప్రజా వ్యతిరేక చర్యలపై టీడీపీ చేస్తున్న పోరాటాలను నీరుగార్చడానికి, ఇప్పటివరకు టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు చంద్రబాబుపై పడ్డారు. చట్టబద్ధ కోర్టుల్లో ఈ కేసులు అపహాస్యం పాలుకాక తప్పదు. ప్రజా కోర్టులో కూడా ఈ కుట్రల్ని ప్రజలు నిలదీయాలి. అసైనీదారుల్ని పట్టాదారులుగా మార్చిన చంద్రబాబుకు దళిత, బహుజనులు అండగా నిలవడమేకాక రిజిస్ట్రేషన్ హక్కును రద్దు చేసిన జగన్‌రెడ్డిని దళితులంతా నిలదీయాల్సి ఉంది.

### మూడురాజధానులపై అసెంబ్లీ రద్దుచేసి

# ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?

## అమరావతి, పోలవరం, లిక్కర్ స్కామ్, నిరుద్యోగంపై గళం

## 18 అంశాలపై చర్చకు పట్టుబట్టాలని టిడిఎల్ పి నిర్ణయం

అమరావతి: తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ (టిడిఎల్‌పి) సమావేశం టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సమావేశంలో పలుకీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 18 అంశాలను అసెంబ్లీలో చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. రాజధాని విషయంలో సీఎం జగన్ మాట తప్పారని సమావేశం పేర్కొంది. మూడు రాజధానుల అంశం రెఫరెండంగా భావిస్తే జగన్? అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని సమావేశం సవాల్ చేసింది.అసెంబ్లీ సమావేశాల వేదికగా ఇదే అంశంపై ప్రభుత్వానికి సవాల్ విసరాలని సమావేశం నిర్ణయించింది.

జగన్ పాలనలో ప్రజలను పన్నులతో బాదేస్తున్నారని టిడిపిసీనియర్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అమరావతి రాజధాని, పోలవరం, లిక్కర్ స్కామ్, నిరుద్యోగం, ప్రజా సమస్యలపై చట్టసభల్లో లేవనెత్తాలని టీడీఎల్పీ నిర్ణయించింది. ఏపీలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలు పెరిగిపోయాయి, వైసీపీ నేతల ఇసుక, మద్యం దోపిడీకి అడ్డే లేకుండా పోయిందని సమావేశం అభిప్రాయపడింది. ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సమావేశాల్లో ఎండగట్టాలని టిడిఎల్పీ సమావేశం నిర్ణయించింది.





### ప్రభుత్వం నుంచి

# ప్రాణభయం ఉంది

#### చంద్రబాబును కలిసిన ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాష్

అమరావతి: రాష్ట్ర పోలీసు శాఖలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ.. కొద్దిరోజుల క్రితం సర్వీస్ నుంచి తొలగించబడిన అనంతపురం జిల్లాకు చెందిన ప్రకాష్ టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు. పోలీసు శాఖలో సమస్యలు, పెండింగ్ నిధుల విడుదలపై ప్ల కార్డు పట్టుకున్నందుకు తనను ప్రభుత్వం ఎలా వేధిస్తోందో వివరించారు. తనను అక్రమ కేసులో ఇరికించి ఉద్యోగం నుంచి తొలగించడమే కాకుండా.... ఇప్పుడు కూడా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ప్రకాష్ ఆవేదన వ్యక్తంచేశారు. తనకు ప్రాణభయం ఉందని....అండగా నిలవాలని ప్రతిపక్ష నేత చంద్రబాబును కోరారు. ప్రకాష్‌తో పాటు గార్లదిన్నెకు చెందిన లక్ష్మి కూడా చంద్రబాబును కలిశారు. తన భర్త విషయంలో తాను పోలీసులను ఆశ్రయించగా...ఆ కేసును పూర్తిగా తప్పుదోవపట్టించి ప్రకాష్‌ను డిస్మిస్ చేశారని ఆమె తెలిపింది. తాను ప్రకాష్ కు ఎటువంటి డబ్బు బంగారం ఇవ్వలేదని,తనను ప్రకాష్ ఎక్కడా వేధించలేదని లక్ష్మి తెలిపింది. ఇదే విషయం తాను మీడియాలో చెప్పిన తరవాత తనపైనా వేధింపులు తీవ్రం అయ్యాయని ఆమె విలపిస్తూ చెప్పింది. తాను న్యాయపోరాటం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాని.... తమకు అండగా నిలవాలని ప్రకాష్ టిడిపి అధినేత చంద్రబాబును కోరారు. ధైర్యంగా ఉండాలని, ప్రతిపక్ష పార్టీగా తాము అండగా ఉంటామని చంద్రబాబు చెప్పారు.

### మార్పులు చేయాలంటే

# పార్లమెంటే చేయాలి

#### నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు

న్యూఢిల్లీ: రాష్ట్ర పునర్విభజన చట్టంలో మార్పులు చేయాలంటే, పార్లమెంటే చేయాలని... కేంద్రానికి కూడా ఆ అధికారం లేదని నరసాపురం ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘురామ కృష్ణం రాజు తెలిపారు. మూడు రాజధానులు అంశంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం శిరసా వహిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాజధానిగా అమరావతి కి , తిరుపతిలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మద్దతు ప్రకటించిన తర్వాత, ఆ పార్టీ ముఖ్య నాయకులు కూడా అమరావతి రైతులు తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమరావతి నుంచి అరసవెల్లి వరకు పాదయాత్రను నిర్వహించాలని గత పది నెలల క్రితమే అమరావతి రైతులను బిజెపి నాయకుడు విష్ణుకుమార్ రాజు కోరారని ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.

# తెనాలిలో పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

- అమరావతి పాదయాత్రలో ఉద్రిక్త పరిస్థితులు
- యాత్రకు అడుగడుగునా హారతులు పట్టిన ప్రజలు
- నందివెలుగు వద్ద ప్రజలు, నేతల సంఘీభావం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తెనాలి)

అమరావతి రైతుల మహా పాదయాత్రను ఏవిధం గానైనా భగ్నం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సర్కారు తొలిరోజు నుంచే కుట్ర చేస్తోంది. మూడో రోజైన బుధవారం పాదయాత్ర కొనసాగుతుండగా... తెనాలి వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేశారు. ఐతానగర్ వైపు పాదయాత్రకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారంయాత్ర చేస్తామన్న రైతులు తెగేసి చెప్పడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డుపై బారికేడ్లు అడ్డంగాపెట్టారు. ఆగ్రహించిన స్థానికులు బారికేడ్లను నెట్టివేసి రైతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు, స్థానికుల మధ్య తోపులాటతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు పోలీసుల బారికేడ్లు ను తోసుకొంటూ రైతులు ముందుకెళ్లారు.



### ఎమ్మెల్యే ఇల్లు ఉందంటూ యాత్ర అడ్డగింత!

అమరావతే ఏకైక రాజధానిగా కొనసాగించాలని కోరుతూ రాజధాని ప్రాంత రైతులు చేస్తున్న అమరావతి టు అరసవెల్లి మహాపాదయాత్ర 2.0 మూడోవ రోజు వాడవాడలా ప్రజా హారతులతో విజయవంతంగా సాగింది. పాదయాత్ర సాగుతున్న దారితో ప్రజలు యాత్రకు ఘనస్వాగతం పలికాలరు. దుగ్గిరాలలో మొదలైన పాదయాత్ర పాతలాకులు, చింతలపూడి, నందివెలుగు, ఎరుకలపూడి మీదుగా తెనాలి చేరుకుంది. అక్కడ మధ్యాహ్నం భోజనం అనంతరం కొన్ని పల్లెల మీదుగా పెద్దరావూరు చేరుకుంది. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం బయలుదేరిన పాదయాత్రను అనూహ్యంగా పోలీసులు అడ్డుకున్నారు. యాత్ర వెళ్లే మార్గంలో ఎమ్మెల్యే ఇల్లు ఉందంటూ, అటువైపు వెళ్లేందుకు యాత్రకు పర్మిషన్ లేదంటూ తెనాలి పోలీసులు యాత్రను అడ్డుకున్నారు. ముందుగానే యాత్రకు సంబందించిన రూట్‌ను పోలీస్ శాఖకు, హైకోర్టుకు సమర్పించినా, కావాలనే యాత్రకు అడ్డంకులు కల్పించాలనే ఉద్దేశంతోనే పోలీసులు అడ్డుకున్నారని రైతులు ఆగ్రహం, ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు రోప్ పార్టీ కార్యకర్తలతో తోపులాటకు దిగారు. జేఏసీ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది.అనంతరం మారిన రూట్‌లో యాత్ర మొదలవగా,అక్కడ సైతం పోలీసులు యాత్రను అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు కొంత ఉద్రీక్తపరిస్థితి నెలకొంది. పోలీసుల వలయాన్ని చేదించుకుని రైతులు యాత్రను కొనసాగించారు.

### ఆలపాటి ఆధ్వర్యంలో ఘనస్వాగతం

యాత్ర తెనాలి నియోజకవర్గానికి చేరుకున్న సమయంలో నందివెలుగు ప్రాంతంలో వేలాది మంది కార్యకర్తలతో తెలుగుదేశంనేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా జగన్‌చేశాడని రాజేంద్ర ప్రసాద్ మండిపడ్డారు. ఏమి ఆశించకుండా రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ 35వేల ఎకరాలు ప్రభుత్వానికి అమరావతి ప్రాంత రైతులు ఇచ్చారని గుర్తుచేశారు. మాజీ మంత్రి నక్క ఆనంద్‌బాబు పాదయాత్రలో రెండో వరుసగా మూడో రోజు‌న సంఘీభావాన్ని తెలియజేశారు. ప్రభుత్వం ఉద్దేశ్యపుర్వ కంగా అమరావతి రైతులపై కక్షసాదిస్తుందని,నాడు ప్రతిపక్షంలో ఉండగా జగన్ అమరావతికి మద్దత్ తెలియజేశాడని, అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చుతున్నదని అన్నారు. మాట తప్పను మడమతిప్పను అన్న జగన్ నేడు అన్నమాట మీద నిలబడలేదని చంద్రబాబు నాయుడు మాట ఇస్తే అమలు చేస్తాడని ఇద్దరికితేడా తెలుసుకోవాలని అన్నారు.మహిళ నేత నన్నపునేని రాజకుమారి నందివెలుగు గ్రామంలో యాత్రకు ఘనస్వాగతం పలికారు. రాజధాని ప్రాంతాల రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి రాష్ట్రంలో ఉన్న మహిళలసంపూర్ణ మద్దత్‌ఉంటుందని,ఒకే రాజధాని అమరావతిగా ఉండాలని కోరుతూ రైతులుచేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.యాత్రకు దారిపొడవునా ప్రజలు హారతులు పట్టారు.యాత్రకు జనసేన,సిపిఎం, సిపిఐ, బిజెపి నేతలతో పాటు విద్యార్ధి సంఘాల నేతలు సంఘీభావం తెలుపుతూ యాత్రలో పాల్గొన్నారు.

### నేటి మహా పాదయాత్ర సాగేదిలా...

అమరావతి మహాపాదయాత్ర 4వరోజైన గురువారం రూట్ మ్యాప్ వివరాలిలావున్నాయి. గురువారం ఉదయం 08:30 గంటలకు పెద్దరావూరు నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం వేమూరు భోజన విరామం ఉంటుంది. ఆ తర్వాత కొల్లూరు వరకు యాత్ర కొనసాగుతుంది. 4వరోజు మొత్తం 17కిలోమీటర్ల పొడవున యాత్ర సాగుతుంది.

## అమరావతి ఉద్యమంపై మంత్రుల వ్యాఖ్యలు హేయం

**మహిళలను కించపర్చేలా మాట్లాడుతున్న వైసిపినేతలు**

**జెఎసి నేత తిరుపతిరావు**



అమరావతి మహా పాదయాత్ర మహోజ్వలంగా కొనసాగుతోంది. వైసిపి ప్రభుత్వం మాకు చేస్తున్న అన్యాయాన్ని కేంద్రం గమనించింది. దాని ఫలితమే కేంద్రం తాజాగా వెలువరించిన ప్రకటన అని జెఎసి నేత తిరుపతిరావు పేర్కొన్నారు.తెనాలిలో వైసిపి దాష్టీకం బహిర్గతం అయ్యింది. వ్యాఖ్యలు హేయంగా ఉన్నాయి.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. మహిళలను కించపరిచేలా వైసిపి నాయకుల మాటలు ఉన్నాయి. కేవలం రైతులు మాత్రమే కాదు.. యువత, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు మద్దతు తెలుపుతున్నారు. మహా పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేక వారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు తమ తీరును మార్చుకోవాలి. ప్రజా రాజధాని గా అమరావతినే కొనసాగించాలి.. లేనిపక్షంలో భవిష్యత్తు వైసిపి కి అంధకారంగా మారుతుందని తిరుపతిరావు పేర్కొన్నారు.










# బ్రిటిష్ రాణి ఎలిజబెత్-2 అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ: బ్రిటిష్ మహారాణి ఎలిజబెత్-2 అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకా నున్నారు. ఈ నెల 17న రాష్ట్రపతి లండన్ బయలుదేరతారు. వెస్ట్ మినిస్టర్ అబ్బేలో ఈ నెల 19న జరిగే క్వీన్ ఎలిజబెత్-2 అంత్యక్రియలకు ద్రౌపది హాజరై, భారత ప్రభుత్వం తరపున సంతాపం తెలియజేస్తారని విదేశాంగశాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. యునైటెడ్ కింగ్‌డమ్, కామన్వెల్త్ దేశాల అధిపతి ఎలిజబెత్-2 ఈనెల 8న మరణించిన విషయం తెలిసిందే. విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ఈ నెల 12న బ్రిటిష్ హై కమిషన్‌ను సందర్శించి, భారత ప్రభుత్వం తరపున సంతాపం తెలిపారు. భారత దేశం ఈ నెల 11న జాతీయ సంతాప దినం పాటించింది. క్వీన్ ఎలిజబెత్-2 అంత్యక్రియల కోసం 9మిలియన్ డాలర్లు (సుమారు రూ.71 కోట్లు) ఖర్చవుతుందని అంచనా. బ్రిటన్‌లోని కొన్ని మీడియా సంస్థలు ఈ వ్యయంపై విమర్శలు చేస్తున్నాయి. ఆర్థిక మాంద్యం దిశగా వెళ్తున్న దేశంలో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నాయి. అయితే, బ్రిటన్‌లో రాజరికానికి ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదనడానికి ఈ అంత్యక్రియల తంతే ఒక నిదర్శనం.



### మినీ బస్సు లోయలోపడి

# 11 మంది మృతి

### 25 మందికి గాయాలు

పూంచ్: జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లా సాన్జియాన్ నల్లా సమీపంలో బుధవారం ఉదయం మినీ బస్సు లోయలో బోల్తాపడి 11 మంది మృతి చెందారు. 25 మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 40 మంది ప్రయాణిస్తున్నారు. బస్సు సాన్జియాన్ నుంచి మండికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు, ఆర్మీ సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మండిలోని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితరులు జరిగిన ప్రాణ నష్టంపట్ల సంతాపం వ్యక్తంచేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాదంలో మరణించినవారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మనోజ్ సిన్హాఆస్పత్రిని సందర్శించి గాయపడినవారిని పరామర్శించారు.తీవ్రంగాగాయపడిన ఆరుగురిని చికిత్స నిమిత్తం విమానంలో జమ్ముకు తరలించారు.

## లిఫ్ట్ కూలి 8 మంది కూలీల దుర్మరణం

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీసమీపంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లోని లిఫ్ట్ బుధవారం ఉదయం కూలిపోవడంతో 8 మంది కూలీలు దుర్మరణం చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఏడో అంతస్తు నుంచి అది కూలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో ఎనిమిది మంది ఉన్నట్లు డీసీపీ లవీనా సిన్హా తెలిపారు. ఈ ప్రమాదం జరగడానికి కారణాలు తెలియవలసి ఉంది.



# దేశంలో 86 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు

- ఏపీలో 6 పార్టీల గుర్తింపు రద్దు
- 253 పార్టీలకు ప్రయోజనాలు రద్దు




న్యూఢిల్లీ: దేశంలో 86 రాజకీయ పార్టీల గుర్తింపును కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆరు రాజకీయపార్టీల గుర్తింపును రద్దు చేసింది. ఆ జాబితాలో ఆల్ ఇండియా ముత్తాహిదక్వామీ మహజ్, భారతదేశం పార్టీ, ఇండియన్స్ ఫ్రంట్, జాతీయ తెలుగు అభివృద్ధి సేవాసమూహం, మన పార్టీ, ప్రజాభారత్ పార్టీ ఉన్నాయి. దేశంలో క్రియాశీలకంగాలేని 253 రాజకీయ పార్టీలు పార్టీ పరంగా పొందే ప్రయోజనాలపై నిషేధం విధించింది. ఈ రెండు జాబితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు 24 ఉన్నాయి. పార్టీ పరమైన ప్రయోజనాలు నిషేధించిన పార్టీల జాబితాలో కేఏ పాల్‌కు చెందిన ప్రజాశాంతి పార్టీ కూడా ఉంది. ఈసీ వద్ద రిజిస్టర్ అయిన పార్టీలలో చాలా పార్టీలు ఉనికిలో లేవు. కొన్ని పార్టీలు క్రియాశీలకంగా లేవు. ఎన్నికల్లో కూడా పోటీ చేయడంలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘంపార్టీల ప్రక్షాళన మొదలుపెట్టింది. క్రియాశీలకంగా లేని పార్టీలపై చర్యలు తీసుకుంటోంది. క్రియాశీలకంగా లేని పార్టీలకు కేటాయించిన గుర్తులను ఈసీ రద్దు చేసింది.

ఢిల్లీ, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 253 పార్టీలు క్రియాశీలకంగా లేవని తేలింది. 2014, 2019 ఎన్నికల్లో పోటీచేయని రాజకీయ పార్టీలను కూడా క్రియాశీలకంగాలేనివిగా గుర్తించారు.

ఎన్నికల గుర్తు కోసం దరకాస్తు చేసుకుని కూడా ఈ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆదాయపు పన్ను మినహాయింపు పొందేందుకే కొందరు రాజకీయ పార్టీలను రిజిస్టర్ చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఈసీ పేర్కొంది.

పార్టీ రిజిస్టర్ అయిన ఐదేళ్ల లోపు ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల్లో పోటీ చేయాలని ఈసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆ తరువాత కూడా పోటీ చేయడం కొనసాగించాలని పేర్కొంది.

# శివగిరి మఠంలో సన్యాసులను కలిసిన రాహుల్ గాంధీ

తిరువనంతపురం: భారత్ జోడో యాత్రలో భాగంగా 8వ రోజు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బుధవారం కేరళలో పర్యటించారు. "భారత్ జోడో యాత్ర" కేరళలో అడుగుపెట్టిన నాల్గవ రోజు ప్రారంభించే ముందు ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ నారాయణ గురుకు నివాళు లర్పించేందుకు తిరువనంతపురంలోని శివగిరి మఠాన్ని రాహుల్ గాంధీ సందర్శించారు. సన్యాసి శ్రీ నారాయణ గురువు ముందు తల వంచి నమస్కరించారు. అక్కడి సాధువుల ఆశీర్వాదం పొందారు. సందర్శన ఫోటోలను రాహుల్ గాంధీ ఫేస్‌బుక్‌లో పంచుకుంటూ, "శివగిరి మఠాన్ని సందర్శించడం ద్వారా గొప్ప ఆధ్యాత్మిక, దార్శనికుడు, సంఘ సంస్కర్త శ్రీ నారాయణగురువుకు నివాళులు అర్పించాను. శ్రీ నారాయణ గురు ప్రజల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. మహాత్మా గాంధీతో సహా అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులపై ప్రభావం చూపారు" అని పేర్కొన్నారు.








# బ్రిటన్ పార్లమెంట్ ఆవరణలో క్వీన్ ఎలిజిబెత్ పార్థివదేహం

## 19వతేదీన అంత్యక్రియలు

లండన్: క్వీన్ ఎలిజిబెస్ పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం లండన్‌లోని పార్లమెంటు ఆవరణలో ఉంచారు. సెప్టెంబర్ 19న ఎలిజిబెత్ రాణి అంత్య క్రియలు జరిగే వరకు శవపేటిక నాలుగు రోజుల పాటు అక్కడే ఉంటుంది. క్వీన్ ఎలిజబెత్ పార్థివ దేహాన్ని బకింగ్‌హామ్ ప్యాలెస్ నుండి లండన్‌కు తీసుకు వచ్చారు.ఆమె శవపేటికను గుర్రపుగన్ క్యారేజీ ద్వారా పార్లమెంటు వద్దకు తీసుకొచ్చారు. వేలాదిమంది బ్రిటన్వాసులు రాణి ఎలిజిబెత్‌ను కడసారి చూపు చూసేందుకు వీలుగా అక్కడ ఉంచారు. తొలుత ఎనిమిది మంది పాల్ బేరర్లు ఓక్, సీసంతో కప్పబడిన శవపేటికను వెస్ట్ మినిస్టర్ హాల్‌లోకి తీసుకువెళ్లారు. దానిని కాటాఫాల్క్ అనిపిలిచే ఎత్తైనప్లాట్‌ఫారమ్‌పై ఉంచారు.

రాయల్ స్టాండర్డ్, రాష్ట్ర కిరీటంతో శవపేటిక పైన ఉంచే సమయంలో విశ్రాంతి ఫిరంగి కాల్పులతో సైనికులు గౌరవ వందనం చేశారు. ఏడు దశాబ్దాల ఎలిజిబెత్‌కు అత్యంత ఘనంగా వీడ్కోలు పలికేందుకు బ్రిటన్ పౌరులు బారులు తీరారు.

# సైనికులతో కలసి జెలెన్స్కీ విజయోత్సవ వేడుకలు

**సోషల్ మీడియాలో వైరల్ మారిన చిత్రాలు**



ఉక్రెయిన్: మెరుపు ఎదురుదాడిలో రష్యా నుండి కైవ్ సైన్యం ఇటీవల తిరిగి స్వాధీనం చేసుకున్న వ్యూహాత్మక నగరమైన ఇజియంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోడిమిర్ జెలెన్స్కీ బుధవారం సైనికులతో కలసి విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రష్యా ఆరు నెలల దండయాత్రలో ఈ సందర్భన ఆసక్తిరేకేత్తించింది. ఉక్రెయిన్‌లోని మొత్తం డాన్‌బాస్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలనే క్రెమ్లిన్ ఆశయాలను తాజా పరిణామాలు తీవ్రంగా గండికొట్టాయి.

"మా నీలం-పసుపు జెండా ఇప్పటికే నిర్బంధిత ఇజియమ్‌లో ఎగురుతోంది. ప్రతి ఉక్రేనియన్ నగరం మరియు గ్రామంలో ఇది ఉంటుంది" అని జెలెన్స్కీ సోషల్ మీడియాలో ఒక ప్రకటనలో తెలిపారు. మేము ఒక దిశలో మాత్రమే కదులుతున్నాము, ఈ పయనం ముందుకు విజయం దిశగా సాగుతోంది అని తెలిపారు. అతని కార్యాలయం ద్వారా విడుదల చేసిన చిత్రాలు ఉక్రేనియన్ నాయకుడు ముదురు ఆకుపచ్చ రంగును ధరించినవి, సైనికులతో సెల్ఫీలు తీసుకుంటున్నప్పుడు జెండా ఎగురవేత కార్యక్రమంలో సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ గార్డుల చుట్టూ నిలబడినవి ఉన్నాయి. ఉక్రెయిన్ ఇటీవలి రోజుల్లో రష్యాకు సరిహద్దుగా ఉన్న ఈశాన్య ఖార్కివ్ ప్రాంతంలో భారీ విజయాలు సాధించిందని పేర్కొన్నారు. నల్ల సముద్రంలోని ఖేర్సన్ ప్రాంతానికి సమీపంలో ఉన్న దక్షిణ ముందు భాగంలో ఉన్న భూభాగాన్ని వెనక్కి తీసుకున్నట్లు పేర్కొంది. తన దళాలు చివరికి ద్వీపకల్పాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటాయని జెలెన్స్కీ తెలిపారు.

# ఉక్రెయిన్‌లో శాంతినెలకొనే పరిస్థితులు లేవు!

## ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు గుటెర్రస్

ఐక్యరాజ్యసమితి: ఉక్రెయిన్‌లో ప్రస్తుతానికి శాంతి నెలకొనే అవకాశాలు లేవని ఉన్నాయని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెర్రస్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో టెలిఫోన్ సంభాషణ తర్వాత ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ రష్యా నుంచి ఆహారం, ఎరువుల ఎగుమతులకు సంబంధించి ఉన్న అడ్డంకులను అధిగమించే ప్రయత్నాలపై పుతిన్ తో చర్చించినట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని త్వరగా ముగించే దిశగా తగినంత పురోగతి ఉందని చెప్పడం మాత్రం అమాయకత్వమే అవుతుందని అన్నారు. మనం శాంతికి ఇంకా చాలా దూరంగా ఉన్నామని నేను భావిస్తున్నాను. అది త్వరలో జరుగుతుందని నేను చెబితే నేను అబద్ధం చెప్పినట్లేనని గుటెర్రెస్ విలేకరుల సమావేశంలో అన్నారు. "నాకు ఎలాంటి భ్రమ లేదుబీ ప్రస్తుత సమయంలో శాంతి ఒప్పందానికి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి," అని చెప్పారు. కాల్పుల విరమణ కూడా కను చూపులో లేదన్నారు. ఫిబ్రవరి చివరలో రష్యా తన పొరుగుదేశాన్ని ఆక్రమించినప్పటి నుండి యుద్ధం గురించి అస్పష్టమైన అంచనా ఉన్నప్పటికీ,తాను రెండు వైపులా సంబంధాలను కొనసాగిస్తున్నానని



గుటెర్రస్ పేర్కొన్నారు."అయితే ఏదో ఒకరోజు ఉన్నత స్థాయి చర్చకు వెళ్లడం సాధ్యమవుతుంది" అని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈలోగా రష్యా ఎగుమతులపై చర్చలు కొనసాగుతాయని తెలిపారు.

రష్యన్ ఆహారం, ఎరువుల ఎగుమతి కావాల్సినవి కొన్ని ఉన్నాయి, కానీ అవి అవసరమైన వాటికంటే చాలా తక్కువ" అని గుటెర్రెస్ చెప్పారు. నల్ల సముద్రం గుండా రష్యన్ అమ్మోనియా ఎగుమతుల అవకాశం గురించి చర్చలు జరుగుతున్నాయి. అమ్మోనియా ఒక కీలకమైన ఎరువుల పదార్థం, సహజ వాయువు నుండి ఉత్పన్నమైన హైడ్రోజన్‌తో గాలి నుండి నత్రజనిని కలపడం ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది. పెరుగుతున్న గ్యాస్ ధరల కారణంగా అనేక యూరోపియన్ ఎరువుల తయారీదారులు అమ్మోనియా ఉత్పత్తిని నిలిపివేశారు. ఎరువుల సంక్షోభం నాటకీయ స్థాయికి చేరుకుం దని గుటెర్రెస్ ఆందోళన వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది ప్రపంచ ఆహార కొరత ఏర్పడుతుందన్న భయాన్ని మరోమారు వ్యక్తంచేశారు.

# జగన్‌రెడ్డి దెబ్బ అంటే అబ్బ అంటోన్న సీబీఐ

## వివేక హత్య కేసు సూత్రధారులెవరో సీబీఐకి తెలుసు ♦ జగన్, విజయసాయి, అవినాష్‌లను ఎందుకు విచారించలేదు?

## నేనే చట్టం అన్నట్లున్నది జగన్ ధోరణి ♦ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

అమరావతి: పాత తెలుగు సినిమాల్లో బాబులు గాడి దెబ్బ అంటే గోల్కొండ అబ్బ అన్నట్లు జగన్ రెడ్డి దెబ్బ అంటే సీబీఐ అబ్బ అంటోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరి లోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథం గా... నేడు సీబీఐ రాష్ట్రంలో కేసులు దర్యాప్తు చేయాలంటే భయపడుతోంది. లోకల్ పోలీసు వ్యవస్థ సీబీఐ కి సహకరించక పోగా సహాయ నిరాకరణ చేస్తోంది. జగన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు వరకు సీబీఐ కేసు దర్యాప్తు చేస్తే లోకల్ పోలీసు వ్యవస్థ భయపడే పరిస్థితి ఉండేది. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సీబీఐ రాష్ట్రంలో కేసులు దర్యాప్తు చేయాలంటే భయ పడుతోంది. ఏపీ పోలీసులు సీబీఐ అధికారులపై ప్రైవే టు కేసులు బనాయిస్తున్నారు.లోకల్ పోలీసులు సీబీఐ పై ఎప్పుడు ఏ కేసులు పెడతారో, ఏ సీబీఐ అధికారిని లాక్కెళ్తారో, ఎవరు చార్జిషీట్ పెడతారో అనే భయంలో సీబీఐ ఉంది.

### వివేక హత్య కేసులో సూత్రదారులు సీబీఐకి తెలుసు

జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు గడుస్తున్నా ఆయన బాబాయి వివేక హత్య కేసును సీబీఐ విచారించలేని పరిస్థితి. వివేక హత్య కేసు వెనుక సూత్రధారులు ఎవరో సీబీఐకి తెలుసు. దోషులను పట్టుకోకుండా అడుగడుగునా సీబీఐకి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలందరికి తెలుసు. వివేక హత్య కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్ట్ చేస్తారన్న ప్రతిసారి జగన్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళుతున్నారు. జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్ళిన ప్రతి సారి ఏం జరుగుతుందో తెలియదు. సీబీఐ మాత్రం వివేక కేసులో వెనుకడుగు వేస్తోంది. సీబీఐపై కేసులు పెట్టే చరిత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేదు. నేనుండగా నాదే చట్టం మరోచట్టం లేదని జగన్ ధోరణిగా ఉంది. రాజకీయ వ్యవస్థ ఈ విధంగా ప్రవర్తిస్తుంటే నేరాల దర్యాప్తు రాష్ట్రంలో ఎలా కొనసాగుతుంది. డబ్బుండి దౌర్జన్యం చేసిన వారే అభివృద్ధి చెందే పరిస్థితులు తేవాలనుకుంటున్నారు.



### నేరస్థులను తప్పించడానికి కొత్త చట్టాలు

ఎంతో మంది మహానుభావులు, ముఖ్యమంత్రులు జైలు జీవితాలు గడిపిన చరిత్ర ఉంది. ఇందిరా గాంధీ సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా చేసిన ఉక్కు మహిళ. ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపించిన సంఘటనలు ఉన్నాయి. ఇవన్నీ కాదని నేరస్థులను తప్పించడానికి కొత్త చట్టాలను అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి అరెస్టు చేయొద్దని చెబితే సీబీఐ చేయదా? ఏ1 ముద్దా యి జగన్‌ని, ఏ2 ముద్దాయి విజయసాయిని ఇంత వరకు సీబీఐ విచారణ చేయలేదు. ముఖ్యమంత్రి ఏమైనా సీబీఐకి అతీతుడా? వివేకది గుండెపోటు అని ప్రకటించిన విజయసాయిరెడ్డిని సీబీఐ ఎందుకు విచా రించలేదు? అనుమానితుడుగా ఉన్న ఎంపీ అవినాష్ రెడ్డిని ఎందుకు విచారణ చేయలేదు. సామన్యుడికి న్యాయం జరిగే పరిస్థితి రాష్ట్రంలో ఉందా అన్న అను మానం కలుగుతోంది.

గతంలో ఎంతో పటిష్టమైన కేసులను దర్యాప్తు చేసిన చరిత్ర సీబీఐకి ఉంది. కడప సెంట్రల్ జైలులో ఉన్న గెస్ట్ హౌస్ లో సీబీఐ బస చేస్తుందంటే వారిని ఏ విధంగా భయభ్రాంతులకు గురిచేస్తున్నారో అర్థ మవుతుంది. వివేక హత్య కేసు వల్ల వాళ్ళ ప్రతిష్ఠని వారు పోగొట్టుకోకూడదు. వివేక హత్య కేసును చేధించ లేకపోతే సీబీఐకి భవిష్యత్తు ఉండదు. దాని డైరెక్టర్ వివేక కేసుకు సంబంధించి చర్చ జరిపించాలి. విచారణ గురించి న్యాయస్థానం కూడ సమీక్ష జరిపించాలి.ఈ కేసును ఇలానే నీరు గారిస్తే ప్రజలలో సీబీఐ, న్యాయస్థానం, ప్రజాస్వామ్య పరిపాలన, రాజ్యాంగం మీద నమ్మకం పోయే పరిస్థితులు ఎదురవుతాయి.

### నేరస్థులకు లోకల్ పోలీసుల అండ

నేరస్థులకు లోకల్ పోలీస్ అండగా ఉండడం ఏమిటి? రాష్ట్రంలో ప్రతి వ్యక్తి వివేకానందరెడ్డిని హత్య చేసిందెవరో తెలుసుకోవాలని తాపత్రయ పడుతున్నా రు. ఇదివరకు జగన్ కూడా ఆసక్తి కనబరిచారు. మా బాబాయిని చంపిందెవరో తేల్చాలని కోర్టులో కేసు వేశారు. ఆ తరువాత ఎందుకో ఆయన ఆసక్తి కనబర చలేదు. ప్లేటు ఫిరాయించడంలో మతలబేమిటో తెలి యదు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత తన తండ్రిని చంపిన నేరస్థుల భరతం పట్టాలని కోర్టుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. వివేకానందరెడ్డి కుమార్తె, అల్లుడు, డ్రైవర్ దస్తగిరిలు మాకు ప్రాణహాని ఉందనడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. వివే కాను హత్యచేసిన అసలు నేరస్థులను పట్టుకోవడంలో పోలీసులు సీబీఐకి సహకరించమని డీజీపీ రాజేంద్ర నాథ్‌రెడ్డి సూచించాలి. అసలైన ముద్దాయిలను పట్టు కొని సీబీఐ డైరెక్టర్ సమీక్షలు జరిపి ఈ కేసును వీలై నంత తొందరగా ఓ కొలిక్కి తేవాలి. తన బాబాయిని హత్య చేసినవారిని గుర్తించి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై కూడా ఉంది. ఆయన రాష్ట్ర పోలీసులకు సూచించాల్సిన అవసరముంది. న్యాయా న్ని చంపొద్దు, ధర్మాన్ని హత్యచేయొద్దని వర్ల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# యువతకు ఓ మంచి వేదిక తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్

అమరావతి: తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ యువత కు ఓ మంచి వేదికగా నిలిచింది. ఈ వింగ్ ఆధ్వర్యం లో చేపట్టిన ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్ ద్వారా ఎంతో మంది రాజకీ యాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఇంటర్న్ షిప్ ద్వారా వందల మంది యువతీ యువ కులకు రాజకీయాల పట్ల అవగాహన కల్పి స్తున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఒక ఇంటర్న్‌షిప్‌ను గత సంవత్సరం ఆగస్టులో ప్రారంభించారు. అది జులై వరకు కొనసా గింది. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సర్టిఫికెట్ ప్రదానోత్సవంలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. యువతీ యువకులు రాజ కీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకతను ఆయన తెలియ



జెప్పారు. ఆ ట్వీట్‌ను షేర్ చేయగా, వైసీపీ, దాని సోషల్ మీడియా మూర్ఖులు దేవేందర్‌రెడ్డి గుర్రంపాటి (ఏపీ ఫారెస్ట్ విభాగం చైర్మన్) వంటి కొందరు సోషల్ మీడియాపేజీల్లో వెళ్లగక్కుతున్న విషం మహి ళామణుల అస్తిత్వాన్నే ప్రశ్నర్థకం చేస్తోంది. మహిళలపై వారు చేసే అభ్యంతరకర కామెంట్లు మహిళలకు వారిచ్చే గౌరవాన్ని తెలియచేస్తుంది.

తెలుగుదేశం చేపట్టిన మహిళా ఇంటర్న్ షిప్‌కు హాజరైన మహిళల మనోభావాలు, వారి ఆత్మగౌరవం దెబ్బ తినేలా పెచ్చరిల్లిన వారి ప్రవర్తనపై జాతీయ మహిళా కమిషన్ కు, సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ దారుణాలకు పాల్పడే ఏ ఒక్కరిని వదిలిపెట్ట కుండా అవసరమైన న్యాయ పరమైన చర్యలు తీసు కుంటామని ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి తెలిపారు.

### 'అమరావతి యాత్ర'కు స్పందన చూసి

# ఆందోళనలో వైసీపీ నాయకులు

◆ డైవర్షన్ రాజకీయాలకు తెర లేపారు ◆ రెండేళ్ల తరువాత అరెస్టులు చేయడం ఏంటి?

◆ టీడీపీ ఎమ్మెల్యే డోల బాలవీరాంజనేయస్వామి



అమరావతి: అమరావతి రైతుల మహాపాద యాత్రకు అపూర్వ స్పందన రావడంతో వైసీపీ నేతల్లో ఆందోళన మొదలైందని, దాంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని టీడీపీ ఎమ్మెల్యే డోల బాలవీరాంజనేయస్వామి మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... అమరావతి అసైన్డ్ భూములకు సంబంధించి సీబీఐ అధికారులు అయిదుగురిని అరెస్టు చేసి, ఇద్దరిని కోర్టుకు హాజరు పరచారు. కోర్టు వారికి రిమాండ్ విధించకుండా 41ఎ నోటీసులు ఇవ్వమని తిప్పి పంపింది.

ఈ తీరు చూస్తుంటే వైసీపీ ప్రభుత్వానికి డైవర్షన్ పాలిటిక్స్ పరిపాటి అని అర్థమవుతుంది. రైతులు చేస్తున్న అమరావతి నుంచి అరసవల్లి వరకు పాద యాత్ర విజయవంతం కానుంది. అమరావతి రాజధానికి, రైతులకు వస్తున్న ఆదరణని చూసి వైసీపీ నాయకులు ఓర్వ లేకపోతున్నారు. ప్రతిపక్ష టీడీపీ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తి చూపిస్తుందనే ఆందోళనతో వైసీపీ నాయకులు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారు.

## రెండేళ్ల తరువాత అరెస్టులు ఏమిటి?

2020లో కేసు నమోదు చేసి రెండేళ్ల తరువాత అరెస్టులు చేయడం అందులో భాగమే. ఆ కేసులో ఏ1 నిందుతుడిగా ఉన్న వ్యక్తిని నేటికీ అరెస్ట్ చేయలేదు. రాజకీయంగా ఇబ్బంది పెట్టేవారి పేర్లను తీసుకుని వాళ్ళను అరెస్ట్ చేయిస్తున్నారు. ఉదాహరణకు వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డిని అరెస్ట్ చేయకుండా వదిలేశారు.

రామకృష్ణా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగస్తులని, మాజీ మంత్రి నారాయణను అమరావతి అసైన్డ్ భూముల కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై పెట్టే ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ కేసులు రామకృష్ణా హౌసింగ్ ఉద్యోగస్థులపై ఎలా పెడతారు? మాజీ మంత్రి నారాయణ దళితుల భూములను ఉద్దేశ పూర్వకంగా కొట్టే శారనడం అన్యాయం. మాజీ మంత్రి నారాయణ రామకృష్ణా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వాళ్లతో ఆర్థిక లావా దేవీలు జరిపారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రామకృష్ణా హౌసింగ్ వాళ్లతో నారాయణ తన బిజినెస్‌కు సంబంధించిన లావాదేవీలు మాత్రమే జరిపారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్లని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలకు, ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంటుకు సమర్పించారు.

## దళితుల భూమి ఎకరా కూడా ఎవరికీ రిజిస్టర్ చేయలేదు

దళితుల అసైన్డ్ భూమి ఒక్కఎకరా కూడా ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. నాడు రిజిస్ట్రారు అమరావతి భూముల రిజిస్ట్రేషన్లను పెండింగ్‌లో పెట్టారు. ఆ రిజిస్ట్రేషన్లని రద్దుచేశారు. అసైన్డ్ దారు నుంచి భూమి వేరే వ్యక్తికి రిజిస్టర్ అయి ట్రాన్సఫర్ అయినప్పుడు మాత్రమే పీఓటీ యాక్ట్ 1977 వర్తిస్తుంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో ప్రకటన కూడా చేశారు. అసైన్డ్ భూములకు సంబంధించి సీఆర్డీఏ ఒక నివేదకను ఇచ్చింది. 8, డిసెంబర్, 2014కు ముందు ఎవరి పేరు మీద ఉన్నయో వాళ్లకు మాత్రమే ఆ భూములకు సంబంధించిన పెన్షన్లు, ల్యాండ్ పూలింగ్‌కు అవకాశం ఉంటుంది. ఆ తరువాత ఎటువంటి ట్రాన్సాక్షన్లకు అనుమతులు ఇవ్వం అని ప్రభుత్వం తేల్చి చెప్పింది. తమ భూములు లాక్కున్నారన్న అభియోగాలు ఎవరూ చేయలేదు.

## ఇడుపులపాయలో వైఎస్ వందల ఎకరాల ఆక్రమణ

ఇడుపులపాయలో వందల ఎకరాల అసైన్డ్ భూములని ఆక్రమించుకున్నారని వైఎస్.రాజశేఖర్‌రెడ్డిని అసెంబ్లీలో ప్రశ్నించారు. అసైన్డ్ భూములని తెలియక కొనుగోలు చేశామని రాజశేఖర్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. కొన్ని సంవత్సరాలపాటు అసైన్డ్ భూములని జగన్ రెడ్డి అనుభవించారు. గతంలో జగన్‌రెడ్డి తండ్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు పనులు చేయించారు. వాళ్లను కోర్టుల పాలు చేశారు. నేడు జగన్ రెడ్డి అదే తీరులో అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. అమరావతి రైతులను అక్రమంగా అరెస్ట్ చేసే కుట్రలు చేస్తున్నారు. వైసీపీ నాయకులు ఆధారాలు లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడొద్దు. రికార్డ్ చేయకుండా జీవోలను జారీ చేసిన అధికారులను శిక్షించాలి. టీడీపీ నాయకులకు న్యాయం స్థానం పై అపారమైన గౌరవం, నమ్మకం ఉంది. నేడు వైసీపీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. న్యాయస్థానాలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులను ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయస్థానంలో ఎదుర్కొంటామని బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

### నేడు తెలుగు యువత

# చలో అసెంబ్లీ

**తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు**

అమరావతి: నిరుద్యోగ రణంలో భాగంగా గురువారం తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలిరావాలని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపునిచ్చారు. ఈ దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాదయాత్ర యాత్రలో తాను అధికారంలోకి రాగానే ఖాళీగా వున్న 2 లక్షల 35వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్నాడని తెలిపారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలయినా ఆ మాట నిల బెట్టుకోలేదని ఆయన బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన ఈ దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగు యువత కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగాలు అన్ని భర్తీ చేయాలని శ్రీరామ్ చినబాబు డిమాండ్ చేశారు.

# నిరుద్యోగులను నిలువునా ముంచిన జగన్

**ప్రణవ్ గోపాల్**

అమరావతి: సీఎం జగన్‌రెడ్డి నిరుద్యోగులను నిలువునా ముంచాడని తెలుగునాడు విద్యార్థి సంఘం(టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. ప్రణవ్‌గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసినందుకు నిరసనగా గురువారం చలో అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిసంవత్సరం జనవరిలో ఇస్తానన్న జాబ్ క్యాలెండర్‌పై జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, ఎస్.ఐ, కానిస్టేబుల్ నియామకాల కోసం నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను నిలువునా ముంచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మోసపూరిత హామీలను విస్మరించినందుకే నిరుద్యోగులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చలో అసెంబ్లీకి నిరుద్యోగులు అందరూ తరలిరావాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారా? లేక గద్దె దిగుతారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

**జగన్‌రెడ్డి జేబు సంస్థగా ఏపీపీఎస్సీ**

ఏపీపీఎస్సీని జగన్‌రెడ్డి జేబు సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చాడని ధ్వజమెత్తారు. జాబ్ ఎక్కడ జగన్‌రెడ్డి? అని అడుగుతున్న నిరుద్యో గులకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# వెయ్యి రోజులుగా ఉద్యమిస్తున్నా చలనంలేని ప్రభుత్వం

## మొదటి రోజు నుంచే అమరావతిపై కుట్రలు ♦ టీడీపీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి



అమరావతి: రాజధాని అమరావతి రైతులు వెయ్యి రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని టీడీపీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆయన మాటలు యథాతథంగా... పరిస్థితులు కళ్ల ముందు కనిపిస్తున్నా దాని గురించి తెలుసుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కక్ష, కుట్రే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారు. తెల్లారితే చాలు వైసీపీ నాయకులు అనేక మంది పదేపదే మీడియా సమావేశాలు పెట్టి పాదయాత్ర చేస్తున్న రైతులను దూషిస్తున్నారు. ఒకే రోజు 11 మందితో ప్రెస్ మీట్‌లు పెట్టించారు. పాదయాత్ర విజయవంతం అయితే ప్రజలలో వ్యతిరేకత ఎక్కువ అవుతుందనే భయం జగన్‌రెడ్డికి పట్టుకుంది. వైసీపీ నాయకులు పాదయాత్రని దండయాత్ర అని మాట్లాడటం బాధాకరం. వెయ్యి రోజులైనా న్యాయం జరగలేదని పాదయాత్ర చేస్తుంటే, దాన్ని దండయాత్ర అనడం భావ్యమా? నోటికొచ్చినట్లు దూషించడం తగదు.

### మొదటి రోజు నుంచే అమరావతిపై కుట్రలు

జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన మొదటి రోజు నుంచి అమరావతిపై కుట్రలు, అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం చేస్తోంది. ఇది దిన దినాభివృద్ధి చెంది నేడు పరాకాష్టకు చేరింది. లేని తప్పులను చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీలో అసైన్డ్ భూముల గురించి చర్చించే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి, వైసీపీ నాయకులకు ఉందా అని సవాల్ విసురుతున్నాం. లేదా చర్చకు ఎక్కడకు రమ్మన్నా వస్తాం, రుజువులతో సహా నిరూపిస్తాం. వాన్‌పిక్, వైసీపీ కుంభకోణాలు, లేపాక్షి కుంభకోణం,హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డుకు సంబంధించి అలైన్మెంట్‌ని ఏ విధంగా మార్చారో, ఇడుపులపాయలో 700ఎకరాల అసైన్డ్ భూముల కొనుగోలు,హౌసింగ్ కోసం అసైన్డ్ భూములను లాక్కోవడం, ఇలాంటివి ఎన్నో ఆధారాలతో సహా నిరూపించగలం. జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు లాక్కొన్న అసైన్డ్ భూముల గురించి కాల్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తే వరద ప్రవాహంలా కేసులు వస్తుంటాయి. ఒక్క దళితుడు కూడా అమరావతి అసైన్డ్ భూమి లాక్కొన్నారని కేసు పెట్టలేదు.

### అమరావతిని రాజధానిగా మొదట అంగీకరించిన జగన్‌రెడ్డి

ప్రతిపక్ష పార్టీగా జగన్‌రెడ్డి ఉన్నప్పుడు క్యాపిటల్ ఎక్కడైనా పెట్టండి, కానీ 30వేల ఎకరాల భూమి ఉన్న చోట పెట్టమని పేర్కొన్నారు. దానికి చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా పేర్కొన్నారు. జగన్ రెడ్డి మూడుప్రాంతాలలో చిచ్చు పెట్టదలిచారు. అసెంబ్లీలో అమరావతినిరాజధానిగా అంగీకరిస్తున్నాం అని, ఇప్పుడు మాటమార్చారు. అప్పుడు అమరావతిని రాజధానిగా అన్ని పార్టీలు ఆమోదించాయి. నేడు జగన్‌రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి మూడు రాజధానుల ప్రస్తావన తెచ్చారు. అమరావతిని రాజధానిగా అధికారంలోకి వచ్చినా కొనసాగిస్తాం అని చెప్పడం వాస్తవం కాదా? అది నిజమని నమ్మించడానికి జగన్‌రెడ్డి ఇక్కడే ఇంటిని నిర్మించుకున్నారు. దీన్ని ప్రతి ఒక్క వైసీపీ నాయకుడు ప్రచారం చేశారు.

### అధికారంలోకి రాగానే అమరావతి పనులు నిలిపివేత

జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అమరావతి పనులను నిలిపివేశారు. ప్రధాన ప్రతిపక్షం టీడీపీ ప్రశ్నిస్తే, రాజధానిని తీసేస్తున్నాం అని చెప్పలేదని జగన్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొన్నారు. స్వయాన రాజధాని గురించి ప్రశ్నిస్తే రాజధానిని మార్చడం లేదని వైసీపీ మంత్రి సమాధానమివ్వడం వాస్తవం కాదా? సెలక్ట్ కమిటీకి పంపించడానికి ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తుంటే భయపడి అడ్డుకుంటున్నారు. వైసీపీ అనేక కుట్రలకు పాల్పడుతుంది. అమరావతికి అన్యాయం చేయాలని చూస్తుంది.ప్రజలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తుంది. టీడీపీ 90శాతం భవనాలను పూర్తి చేస్తే జగన్‌రెడ్డి మూడున్నరేళ్లలో 10శాతం కూడాపూర్తి చేయలేదు. నేడు జగన్‌రెడ్డి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కల ఆట ఆడుతున్నారు. ఈ ఆట బెడిసి కొట్టి కేంద్రం నుంచి నిధులు తేలేని పరిస్థితికి చేరారు. రాష్ట్ర రోడ్ల మీద వైసీపీ వాళ్లు ప్రయాణించాలి, వాళ్లు అధికారంలోకి వచ్చాక రోడ్ల పరిస్థితి ఎలా మారిందో తెలుసుకోవాలి. అధికారం కోసం ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారు. జగన్‌రెడ్డి తీరును మార్చు కోకపోతే ప్రజలే సమయం వచ్చినప్పుడు సరైన సమాధానం చెబుతారు. ప్రజలు అధికారాన్ని కట్ట బెట్టింది రాష్ట్రాన్ని, ప్రజల భవిష్యత్తుని బాగుచేయడానికి అని గుర్తించాలి. ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని టీడీపీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి సూచించారు.

# మోసానికి ప్రతిరూపం జగన్‌రెడ్డి

♦ రాజధాని అమరావతి అంశంతో రుజువైంది

♦ మహాపాదయాత్రకు 5 కోట్ల ప్రజల మద్దతు

♦ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



అమరావతి: మోసానికి ప్రతి రూపం జగన్ రెడ్డి అని, రాజధాని అమరావతి అంశంతో రుజువైందని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... నాడు రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులు నేడు హక్కుల కోసం రోడ్డెక్కాల్సివచ్చింది. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడానికే మూడు రాజధానుల అంశానికి తెరలేపారు. అమరావతి రాజధానికి ఒప్పుకుంటున్నానని అసెంబ్లీలో మూడు సార్లు 'ఎస్' అని చెప్పి, జగన్‌రెడ్డి తరవాత మాటమార్చారు. మూడు రాజధానులు కడతామని ఎన్నికలకు ముందు ఎందుకు చెప్పలేదో తెలపాలి. అమరావతి రైతులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడడం బాధాకరం. ఒక రాజధానినే అభివృద్ధి చేయలేని వ్యక్తి మూడు రాజధానులు నిర్మించగలడా? చంద్రబాబు కట్టిన అసెంబ్లీ, సెక్రటేరియేట్‌లలో పరిపాలన సాగిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

### మహాపాదయాత్రకు ఐదు కోట్ల ప్రజల మద్దతు

అమరావతి రైతుల మహాపాదయాత్రకు ఐదు కోట్ల ప్రజలు మద్దతు ఇస్తున్నా జగన్ మనసు మారకపోవడం బాధాకరం. వ్యక్తిగత స్వార్ధ రాజకీయం కోసం ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. విశాఖలోని వేల ఎకరాల భూముల విలువ పెంచుకోవడం కోసం రాష్ట్రాన్ని బలిచేస్తున్నారు. ఆసక్తితో చేస్తే అమరావతి హైదరాబాద్‌ను తలదన్నే రాజధాని కాగలదు. అమరావతిని నిర్వీర్యం చేస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు న్యాయం చేయలేదు. రాజధాని రైతులకు అవాంతరాలు తలపెడితే అది వైసీపీకి సమాధి అవుతుందని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలి. గతంలో అమరావతి రైతుల తిరుపతి పాదయాత్రలో రోడ్డుపై భోంచేయాల్సివచ్చింది. ప్రజలు ఛీకొడుతున్నా జగన్ లో మార్పు రావడంలేదు. రైతుల ఉద్యమానికి ప్రధాని మోదీనే మారారు. జగన్ ఎంత? అమరావతి రైతులు రాజధాని కోసం చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని జీవీ అన్నారు.

# వైకాపా నేతల అక్రమాలు కనిపించవా స్వామీ?

## టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి సూటి ప్రశ్న

## కబ్జాదారుల కోరల్లో 300 ఎకరాలు ◆ 40 అడుగుల బైపాస్ రోడ్డుకు అడ్డు

చిత్తూరు: డిప్యూటీ సిఎం కె నారాయణ స్వామికి పెనుమూరు మండలంలోని వైకాపా నేతల అక్రమాలు, భూకబ్జాలు కనిపించడం లేదా అంటూ టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి నిలదీశారు. ఈమేరకు సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... నిత్యం మీడియాలో వస్తున్న వార్తలకు స్పందించ కుండా స్వామి వారిని వెనక వేసుకొస్తున్నారని ఆరోపించారు. మండలంలో అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు దాదాపు 300 ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా అనుభవిస్తున్నారని తెలిపారు. స్వామికి చిత్త శుద్ది ఉంటే కబ్జాదారుల కోరల్లో ఉన్న ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదలు, దళితులకు పంచాలని కోరారు. పెనుమూరు మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాధించిన 40 అడుగుల రోడ్డుకు కొందరు ప్రతిబంధకాలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రముఖ నాయకుడు మసీదు సమీపంలో తన కబ్జాలో ఉన్న 3.5 ఎకరాల ( పెద్దినేని బయలు) ప్రభుత్వ భూమిని కాపాడు కోవడం కోసం 40 అడుగుల రోడ్డుకు అడ్డంగా కంచె వేశారని తెలిపారు. గతంలో ఈ 3.5 ఎకరాలలో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని ఆ నాయకుకుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మార్గంలో లే ఔట్ వేసి స్థలాలు అమ్ముకున్న తరువాత



ఒక ఘనుడు 40 అడుగుల రోడ్డునే అక్రమంగా రిజిస్టర్ చేసుకుని బ్యాంకులో రుణం పొందారని చెప్పారు. 1983లో గ్రామ అభివృద్ది కోరి రూపొందించిన మాస్టర్ ప్లాన్ లో పుత్తూరు రోడ్డులోని అల్లాల చెరువు గట్టు నుంచి ముత్యాలమ్మ గుడి, ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళశాల మీదుగా చిత్తూరు రోడ్డు వరకు 40 అడుగుల బై పాస్ రోడ్డును ప్రతిపాధించారని తెలిపారు. అప్పటి నుంచి లే ఔట్లు వేసేవారు 40 అడుగుల రోడ్డు వదిలి పెట్టి పంచాయతీ అప్రూవల్ పొందుతున్నారని చెప్పారు.

అయితే వైకాపా ప్రముఖ నేత ఒకరు తొలినుంచి తన స్వార్థం కోసం రోడ్డు నిర్మాణం చేపట్టకుండా అడ్డు పడుతున్నారని చెప్పారు. స్వామికి నిజాయితీ ఉంటే తక్షణం ఆ రోడ్డును సర్వే చేసి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా మంజూరు అయిన 50 పడకల ఆసుపత్రిని అర్థ ఎకరం స్థలంలో నిర్మించాలని చూడటంలో అర్థం లేదని చెప్పారు. ఆసుపత్రిలో పనిచేసే 21 మంది సిబ్బందికి క్వార్టర్స్, ఆసుపత్రి భవనాలు నిర్మించడానికి కనీసం మూడు ఎకరాల స్థలం అవసరం అన్నారు. స్వామికి చిత్త శుద్ది ఉంటే మసీదు సమీపంలోని 3.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కోరారు. రెండేళ్ల క్రితం ఇద్దరు మంత్రులు పునాది వేసిన బస్టాండు కాంప్లెక్ ఇంతవరకు పూర్తి కాలేదని తెలిపారు. కొందరు నేతలు ప్రభుత్వ స్థలాలు, దేవుని మాన్యాలను కబ్జా చేసి లే ఔట్లు వేసి అమ్ముకుంటున్నా అడిగే నాథుడే లేరని విమర్శించారు. స్వామికి నిజాయితీ ఉంటే మండలంలో వైకాపా నేతలపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయించాలని సుధాకర్ రెడ్డి సవాల్ విసిరారు.

# ఈనెల 19న బ్రాహ్మణ కార్పొరేషన్ ముట్టడి

## రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ నేతల పిలుపు

విజయవాడ: ఈనెల 19న రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పొ రేషన్ ముట్టడికి పిలుపునిచ్చారు. విజయవాడ కేశినేని భవన్ బుధవారం జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ నాయకులు. తెలుగుదేశం బ్రాహ్మణ విభాగం నాయకులు కే శివ శర్మ, గందురి మహేష్ బ్రాహ్మణ కార్పొరేషన్ ముట్టడికి పిలుపు నిచ్చారు. ఈ నెల 19వ తారీకు శనివారం ఉదయం 10 గంటలకు బ్రాహ్మణ కార్పొరేషన్ భవనాన్ని ముట్టడించి, అక్కడే వంటా వార్పు కార్యక్రమంతో నిరసన తెలియచేస్తామన్నారు.




మోసపూరిత హామీలతో బ్రాహ్మణ కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు నిధులు కేటాయిస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ని పూర్తిగా గాలికి వదిలేశారని, బ్రాహ్మణులపై జగన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో లక్షా డెబ్బై రెండు వేల కుటుంబాలకు లబ్ది జరిగిందని, జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బ్రాహ్మణుల పెన్షన్లు తొలగించారని అన్నారు. బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్ షిప్ తొలగించారని, సబ్సిడీ ద్వారా ఇచ్చే రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు బ్రాహ్మణులపై దాడులు దోపిడీలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నార న్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని బ్రాహ్మణ సంఘాలు సంఘటితమై జగన్ రెడ్డిపై పోరాడే సమయం ఆసన్నమైందని, బ్రాహ్మణ కార్పొరేషన్ ముట్టడికి అన్ని సంఘాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడేదే లేదు

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం

### వైసీపీ పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

రాప్తాడు: వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని, ఎలాంటి ఆధారాలు లేకున్నా తనపై ఆత్మకూరు పోలీసుస్టేషన్లో అక్రమంగా కేసు పెట్టించారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం తెలిపారు. నాపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేనప్పటికీ రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయించారని అవేదన వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో కురుబ కులస్తులపై దాడులు, అక్రమ కేసులు, రౌడీషీట్‌లు పెట్టిస్తే భయపడేది లేదని అన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం జండాను ఎగరవేయడానికి కురుబకులస్తులు సిద్దంగా ఉన్నారని తెలిపారు.



## వచ్చే ఎన్నికల్లో టీడీపీదే అధికారం : రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పి టీడీపీకి అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లి మండలం నాగిరెడ్డిగారిపల్లె పంచాయతీలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు ప్రశాంతంగా బతికే పరిస్థితులు లేవని, నిత్యావసరాల ధరలు పెరుగుదలతో పాటు, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా కార్యకర్తలు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలపై పోరాటం చేద్దాం : మాదినేని ఉమామహేశ్వరనాయుడు

- కళ్యాణదుర్గంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు



కళ్యాణదుర్గం: వైసీపీ అరాచకాలపై పోరాటం చేద్దామని, నాడు స్వతంత్రం కోసం పోరాడిన విధంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం జిల్లా కంబదూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు భోజనం వడ్డించారు. అంతకముందు అన్నా క్యాంటీన్లు కూల్చివేతలకు నిరసనగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు మీరిపోతున్నాయని, పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్‌ను కూడా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక ప్రజలు టీడీపీ కార్యకర్తల సహకారంతో క్యాంటీన్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమనికి కంబదూరు మండలంలోని వివిధ గ్రామల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ఏపీలో రైతు వ్యతిరేక పాలన సాగుతోంది: కాలవ శ్రీనివాసులు

- అధిక వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి



రాయదుర్గం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బుధవారం ఉదయం ఆయన మండల టీడీపీ నాయకులు, రైతులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడే నిరసన వ్యక్తం చేశారు. భైరవాని తిప్ప ప్రాజెక్టు నీటిని కిందకు వదలడంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందించారు. భైరవాని తిప్ప ప్రాజెక్టు నీటిని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కిందకు వదలడం వల్లే చాలా పంటలు నాశనమయ్యాయన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల నిండిన ప్రాజెక్టుల నీటిని కిందకు వదలడం వల్లే బిటిపి ప్రాజెక్టు నిండిందన్నారు. వరదలు వస్తున్నాయని ముందే అధికారులు తెలుసుకోలేకనే చెరువులకు నీటిని అందించలేదన్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చిన్నా ,చితక నిర్మాణాలకు భూమి పూజలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో కోట్లాది పనులను భూమి పూజలు చేసి, పనులు పూర్తి చేశామని తెలిపారు. అధిక వరదల వల్ల పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తాను ఏడు రోజుల నుండి నియోజకవర్గంలో తిరుగుతున్నానని తెలిపారు. దాదాపు 15 రోజులుగా వరదలతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఇంతవరకు ఎమ్మెల్యే కాపు పరామర్శించకపోవడం సిగ్గు చేటన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున న్యాయం చేస్తానని కూడా ఎమ్మెల్యే కాపు భరోసా కల్పించపోవడం బాధ్యతారహిత్యం అన్నారు. ఎమ్మెల్యే కాపు భూమి పూజలు చేసి కాంట్రాక్టర్లతో కమిషన్లు దండుకోవడం తప్ప, నష్టపోయిన రైతులను ఏనాడు ఆదుకోలేదన్నారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిటిపి వరద నీళ్లు వస్తే, ఒక్క అధికారి కూడా బిటిపి ప్రాజెక్టు దగ్గర లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. కనీసం గేట్లను ఎత్తడానికి, దించడానికి లస్కార్లు లేక రైతులతో కాలవ గేట్లను ఎత్తిస్తారా అంటూ కాలవ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదవతి హగరి పరివాహక ప్రాంతాల్లో వరద నీట వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రైతులను సకాలంలో ఆదుకోకపోతే వేలాది రైతులతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిచైర్మన్ పూల నాగరాజు, సర్పంచ్ విజయలక్ష్మి, నాగరాజు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఆదేన్న, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, హనుమంత రెడ్డి, మాజీ ఎంపీపీ పాలయ్య, మండల క్లస్టర్ కాలవ సన్నన్న, కెపి దొడ్డి నాగరాజు, దానవేంద్ర, రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి మురళి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, జిల్లా మైనారిటీ కార్యదర్శి ఉస్మాన్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, గోవింద్, సదానంద, రంగస్వామి, సంజీవ, గంగాధర్, మోహన్ రంగ, శివకుమార్,బిటిపి మూర్తి, జయరామి రెడ్డి, చిన్నికృష్ణ, అంజి,సిరిగేదొడ్డి తిప్పేస్వామి, కాలవ రాజు, నిరగంటి తిమ్మప్ప, గొల్ల గోవిందప్ప, రంగారెడ్డి, బిటిపి రాజు,యశోధర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పాస్ అయితేనే పెళ్లి చేసుకోవాలా?

- దుల్హన్ పథకం నిబంధనలపై టిడిపి మైనార్టీ నేతల ఫైర్



జగ్గయ్యపేట: రాష్ట్రంలో మైనార్టీలను సీఎం జగన్మోహన్‌రెడ్డి కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని టిడిపి మైనార్టీ నాయకులు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకానికి ఇచ్చే రూ.50 వేలను లక్షకు పెంచుతానని హామీ ఇచ్చి మైనార్టీలను మోసం చేశారని ధ్వజమెత్తారు. పదవ తరగతి చదివితేనే దుల్హన్ పథకానికి అర్హులని జగన్మోహన్‌రెడ్డి కొత్త నిబంధన పెట్టడాన్ని ఆక్షేపించారు. పదో తరగతి చదివితేనే పెళ్లి చేసుకోవాలా? చదువుకోకపోతే పెళ్లి చేసుకోకూడదా? పల్లెల్లో 10,000, పట్టణాల్లో 12000 మించి ఆదాయం ఉండకూడదని వింత నిబంధన ఏమిటి? అని ప్రశ్నించారు. దుల్హన్ పథకంలో టిడిపి ప్రభుత్వం కోత పెడుతుందని ఎన్నికల ముందు ఆరోపించిన జగన్మోహన్ రెడ్డి... పథకంలో ఎన్నడూ లేని విధంగా తల తోక లేకుండా కొన్ని నిబంధనలు పెట్టడం దారుణమని విమర్శించారు. దుల్హన్ పథకం కావాలని కోరకపోయినా ముస్లిం మైనార్టీల్లో పేదలు ఎక్కువ ఉన్నారని చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెడితే జగన్మోహన్‌రెడ్డి మూడున్నరేళ్లుగా దుల్హన్ పథకాన్ని రద్దుచేసి మైనారిటీలకు మొండి చేయి చూపారన్నారు. తీరా ఇప్పుడు మైనార్టీలకు మేలు జరగకుండా కొత్త నిబంధనలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుల్హన్ పథకం ప్రతి మైనార్టీ కుటుంబానికి చెంది తీరాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సత్తార్, షేక్ మీరా హుస్సేన్, సయ్యద్ అన్వర్, షేక్ మదర్ సాహెబ్ షేక్ కాసిం, షేక్ అక్బర్, షేక్ మన్సూర్, షేక్ అబ్దుల్లా, షేక్ మై బూ, షేక్ నాగుల్ మీరా, షేక్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది



● నందికొట్కూరులో గౌరు వెంకటరెడ్డి అధ్వర్యంలో సమీక్షా సమావేశం

నందికొట్కూరు: రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గంలోని మిడుతూరు, నందికొట్కూరు, పగిడ్యాల, పట్టణ క్లస్టర్ కోఆర్డినేటర్స్, యూనిట్ కోఆర్డినేటర్, బూతు కోఆర్డినేటర్, సెక్షన్ కోఆర్డినేటర్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని శ్రేణులకు సూచించారు. పార్టీ నిర్మాణంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం తప్పకుండా పూర్తిచేయాలని, మరియు క్లస్టర్ కోఆర్డినేటర్స్, యూనిట్ కోఆర్డినేటర్స్, బూత్ కోఆర్డినేటర్స్, పార్టీ గెలుపునకు కృషి చేయాలని పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా క్రమశిక్షణగా మెలగాలన్నారు. పార్టీ2024లో నందికొట్కూరులో విజయకేతనం ఎగరవేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు నియోజకవర్గ పోల్ కో ఆర్డినేటర్ మహేష్ నాయుడు, నందికొట్కూరు మండలాల కన్వీనర్స్ ఓబుల్ రెడ్డి, కాత రమేష్ రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మహేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులు ముర్తుజావలీ, లీగల్‌సెల్ రాష్ట్ర నాయకులు జాకీర్ హుస్సేన్, వార్డ్ కన్వీనర్స్ మరియు తెలుగుయువత నాయకులు మొహిద్దీన్, మద్దిలేటి, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల్ని ఆదుకోవాలి

● రైతులతో కోట్ల సూర్యప్రకాష్ ముఖాముఖి



కర్నూలు: మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి బుధవారం ఉదయం కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించారు. ఉల్లి రైతులతో కోట్ల సూర్యప్రకాష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉల్లి గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఉల్లి సాగుకు భారీ పెటుబడులు పెట్టినా దిగుబడి తగ్గిందని తెలిపారు. క్వింటాలు ఉల్లి రూ.600 కూడా పలకడం లేదన్నారు. ప్రభుత్వమే క్వింటాలు ఉల్లి 4 వేలు చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనాం పద్ధతిలో కొనుగోలు నుంచి రైతులు నష్టపోతున్నారని అన్నారు. బహిరంగ వేలం ద్వారా ఉల్లి కొనుగోలు చేయాలని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ఆ హామీని ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడున్నరేళ్లగా కొనసాగుతున్న జగన్‌రెడ్డి బాదుడు

● ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ అధ్వర్యంలో బాదుడే బాదుడు

ఆళ్లగడ్డ: మూడున్నరేళ్ల నుంచి రాష్ట్ర ప్రజలపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ మండలం గుబగుండం గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలు, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్.. ఇలా అన్ని విషయాల్లోనూ బాదుడే బాదుడు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక



పాలనపై ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అఖిలప్రియ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంగిన వంతెనకు మరమ్మత్తులు చేపట్టాలి

● గన్ని వీరాంజనేయులు డిమాండ్



ఏలూరు: ఏలూరు కాలువపై కుంగిన వంతెనకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు డిమాండ్ చేశారు. గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై ఉన్న ప్రధాన వంతెన ఇటీవల వర్షాలకు కుంగిపోవడంతో ప్రమాదకరంగా మారిందని, అధికారులు వెంటనే మర్మమత్తులు చేపట్టాలని సూచించారు. బుధవారం కుంగిన కాలువ పరిసరాలను ఆయన పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఉపయోగించే వంతెన దెబ్బతినడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శిరిబత్తిన వీర వెంకట సత్యనారాయణ. కరణం పెద్దిరాజు, దూసనపూడి పుల్లయ్య నాయుడు, గ్రామ తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేయాలి: చింతమనేని



● సమీక్షా సమావేశంలో శ్రేణులకు హితబోధ

దెందులూరు: 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేద్దామని నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలకు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేస్తే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలో రావడం ఖాయమన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు రూరల్ మండలంలోని పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో చింతమనేని ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఓటర్ లిస్ట్ పరిశీలనపై దృష్టి పెట్టాలని, మార్పులు, చేర్పులపై అధికారాలకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని శ్రేణులకు సూచించారు. చంద్రబాబునాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి నేడు జగన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అరాచకంపై ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ నిర్మాణంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం తప్పకుండా పూర్తిచేయాలన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ గెలుపుకు కృషి చేయాలని చింతమనేని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి దోపిడీ పాలనకు చరమగీతం పాడాలి : బోడె ప్రసాద్

● తాడిగడపలో బాదుడే బాదుడు



పెనమలూరు: జగన్‌రెడ్డి దోపీడీ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని, ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తాడిగడప మూన్సిపాలిటీలోని 2వ వార్డు నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించి ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, నేటి వైసీపీ పాలనలో సాగుతున్న అరాచకంపై ప్రజలకు వివరిచేందుకే బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిక్కోలు గడ్డ నీ అబ్బ జాగీరా... అప్పులరాజు?



విజయవాడ: అమరావతి నుండి అరసవల్లి వరకు రైతులు చేపట్టిన రాజధాని రైతుల పాదయాత్రను సిక్కోలు గడ్డపై అడుగుపెట్టనివ్వబోమని,అడ్డుకుంటామని పశు వుల మంత్రి అప్పులరాజు చేసిన వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్ ఖండించారు. అమరావతి ఏకైక రాజధాని అని ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజలందరూ ముక్తకంఠంతో ఉన్నారని, పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. 1000 రోజుల నుండి జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అమరావతి రాజధాని రైతులు వెనకడుగు వేయకుండా పోరాడుతున్నారని, రాజధాని రైతులకు న్యాయదేవత అండగా ఉందన్నారు. అప్పలరాజు చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే రాజధాని రైతుల పాదయాత్రపై వైసిపి గూండాలు దాడి చేసే ప్రమాదం ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. పలాస లో పెట్టిన నాన్ పొలిటికల్ జేఏసీ ఒక భోగస్ జేఏసీ అన్నారు. ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిందని గత మూడున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి తెలుగుదేశం నాయకులపై బురద జల్లిన న్యాయస్థానం అది తప్పుడు ఆరోపణ అని తేల్చిందని, వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు అన్నారు. మూడు రాజధానులను అని మాట్లాడే మీ వైసీపీ నాయకులను రాష్ట్ర ప్రజలు గుడ్డలూడదీసి కొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు గోరంట్ల సంఘీభావం

● రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతేనని స్పష్టీకరణ




మంగళగిరి: రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతేనని రాజధానికి నిస్వార్థంగా, స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతుల త్యాగాలు వెలకట్టలేవని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. బుధవారం అమరావతి రైతుల పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. 3వ రోజులు రైతులు చేపట్టిన యాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాజధాని కోసం నిస్వార్థంగా, స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం మహా పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తుందని అది వారి తరం కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జగన్‌రెడ్డి తన చేతగానీ తనంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారని మండిపడ్డారు. ఆదాయాన్ని సృష్టించే అమరావతిని చంపేసిన జగన్‌రెడ్డి... మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విబేధాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి లాంటి నీచమైన ముఖ్యమంత్రిని తాను ఇంత వరకు చూడలేదని రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్ర విజయవంతం కావాలని, రాష్ట్రాభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరూ అమరావతి రైతుల ఉద్యమానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

## పోలవరం వరద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

● బొరగం శ్రీనివాసులు డిమాండ్



పోలవరం: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరదలు రావటం వలన కుక్కునూరు మండలం, మారేడుబాక గ్రామంలో మునిగిన పంట పొలాలను నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పరిశీలించారు. రెండు నెలల వ్యవధిలో మూడుసార్లు గోదావరి వచ్చి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏదో తూతూమంత్రపు పర్యటన చేసి వెళ్లిపోయారని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు చెల్లించి, పునరావాస కాలనీలకు తరలించాల్సిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారులు సైతం మాటలు చెప్తున్నారు తప్ప చేతల్లో మాత్రం ఏమి చేయటం లేదని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 30వేలు పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, కుక్కునూరు పంచాయతి ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, కోటగిరి సత్యనారాయణ, పులి శ్రీను, కె రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాగ్రహ దీక్ష

● సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



హిందూపురం: రాష్ట్ర విద్యా శాఖలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోరుతూ హిందూపురం పార్లమెంట్‌లోని టీఎన్ఎస్ఎఫ్ నేతలు బుధవారం విద్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా, విలీనం పేరిట ఉన్న పోస్టులు రద్దు చేయడం, సీపీఎస్‌పై మాట తప్పడం, హక్కుల కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై అక్రమ కేసులు బనాయించడం, ఉపాధ్యాయురాళ్ల ఇళ్లకు రాత్రిళ్లు పోలీసులను పంపి భయభ్రాంతులకు గురి చేయడం చూస్తే ఉపాధ్యాయ రంగంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. పాఠశాలల విలీన ప్రక్రియను జీఓలను వెంటనే రద్దు చేయడంతో పాటు, జీఓ నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులందరికి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వర్తింపజేయాలని టీఎన్ఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సభ్య సమాజంలో కొడాలి నానికి చోటులేదు

● శ్రీకాకుళంలో టీడీపీ శ్రేణుల మండిపాటు



శ్రీకాకుళం: కొడాలి నాని లాంటి వ్యక్తులకు సభ్య సమాజంలో చోటు లేదని, స్త్రీలను సైతం అవమానకరంగా మాట్లాడినా ఇప్పటి వరకు నానిపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని టీడీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం, గార పంచాయతీలో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కొడాలి నాని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. నానిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గార మండల టీడీపీ అధ్యక్షులు లోపింటి రాధ కృష్ణరెడ్డి, ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పొట్నూరు కృష్ణ మూర్తి, కళింగపట్నం ఎంపీటీసీ కిలుగు అప్పలనాయుడు, గారుమళ్ళ అబ్బాయి నాయుడు, ఆరాంగి దశరథరావు,గంగు ప్రభాకర్, కొడలక్ష్మయ్యా, పొట్నూరు వైకుంఠరావు, వజ్జ సూరిబాబు, పండి పరమేష్, ఎన్ని గోపి, దుమ్ము సందయ్య, మైలపల్లి నూకయ్య, సూరాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యం

● వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



పామర్రు: పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డికి కడుపు మంటగా ఉందని కాబట్టే ఆ పార్టీ శ్రేణులు అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లు కూల్చడాన్ని నిరసిస్తూ పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి గ్రామంలో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, రాష్ట్ర తెలుగు మహిళ కాజా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెలమవలస గ్రామంలో బాదుడే-బాదుడు



పార్వతీపురం: డోకిశీల గ్రామ పంచాయతీ చెలమవలస గ్రామంలో పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జీ బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో బాదుడేబాదుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి ,తాళ్ళబురిడి మాజీ సర్పంచ్ బేత లక్ష్మణరావు,తాళ్ళబురిడి గ్రామకమిటి అధ్యక్షులు కోట శ్రీధర్, పుట్టూరు మాజీ MPTC మూడడ్ల అప్పల నాయుడు, పెదబొండపల్లి మాజీ MPTC యాండ్రాపు చిన రామినాయుడు గారు మరియు యువత నాయకులు నీలాపు చంటిగారు మరియు కొండలరావుగారు మరియు గ్రామ నాయకులు సాంబ మూర్తిగారు మరియు అప్పారావు ,రామారావు, రామకృష్ణ, రవణ, అధ్యక్షులు సువ్వాడ శ్రీనుగారు, పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలి

● కర్నూలులో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం... పాల్గొన్న నేతలు



కర్నూలు: రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నేతలు, కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని కర్నూలు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్నంలోని కుర్ని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనుసరించాల్సిన వ్యూహాలు, జగన్‌రెడ్డి దోపిడీ, మోసంపై ప్రజల్లో నిత్యం చర్చ జరిగేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ సభ్యత్వాల నమోదు, బాదుడే బాదుడు, క్లస్టర్, యూనిట్, బూత్ సెక్షన్ కమిటీల ఏర్పాటు, ఓటర్ వెరిఫికేషన్ వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. జగన్‌రెడ్డి అవినీతి అక్రమాలపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ పరిశీలకులు మాజీ శాసన సభ్యులు ప్రభాకర్ చౌదరి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు రామాంజినమ్మ, మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతుడైన కంచర్ల శ్రీకాంత్‌ను ఆశీర్వదించండి

● పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి : అబ్దుల్ అజీజ్



నెల్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ సీనియర్ నేత అబ్దుల్ అజీజ్ కోరారు. రాబోవు పట్టభద్రుల మెల్సీ ఎన్నికలలో భాగంగా తీసుకోవాల్సిన బాధ్యతలకు, ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి కార్యచరణ రూపొందించారు. 2023 మార్చిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రాబోతున్నాయని అందులో తూర్పు రాయలసీమ అభ్యర్థిగా టిడిపి తరపున కంచర్ల శ్రీకాంత్‌ను పోటీకి నిలబడుతూ నిలబెడుతున్నట్లు ఆయన తెలిపారు. జరగబోయేవి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకి ఎవరైతే అక్టోబర్ 1 2019కి డిగ్రీ పూర్తి చేసి ఉంటారో వారు ఓటు వేయటానికి అర్హులని అన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నుండి నవంబర్ ఏడో తేదీ వరకు పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వీటికి సంబంధించిన ఓటర్ నమోదు అప్లికేషన్లు టిడిపి కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంచామని టిడిపి నాయకులు గ్రాడ్యుయేట్ అందర్నీ గుర్తించే స్వయానా వారి ఇళ్లకు వచ్చి నమోదు చేసే కార్యక్రమం చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

## అన్నాక్యాంటీన్లు ధ్వంసం చేయడం దుర్మార్గం : పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



కోవూరు: అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడం దుర్మార్గమని, పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాటీన్ల పట్ల జగన్ వైఖరీ మార్చుకోవాలని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై తక్షణమే న్యాయం చేయాలి

- లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తాం
- కూరపాటి హనుమంతరావు



పల్నాడు: విద్యార్థుల సమస్యలపై తక్షణమే న్యాయం చేయాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు హెచ్చరించారు. పల్నాడు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూరపాటి హనుమంతరావు మాట్లాడుతూ... ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ను వర్తింపజేయాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే భర్తీ చేయాలన్నారు. విశ్వవిద్యాలయలో కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రాయపాటి అమృత్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాకీర్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ముచ్చు వీరయ్య, కార్యదర్శి సుధాకర్, అధికార ప్రతినిధి దైదా చిన్నబాబు, నియోజకవర్గ అధ్యక్షులు. ఏనుగంటి భార్గవ్ సాయి కుమార్, నరా. కిషోర్, జానీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యం : తోయక జగదీశ్వరి



కురుపాం: పేదలకు అన్నం పెడుతుంటే జగన్ ఓర్చుకోలేకపోతున్నాడని, టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేసి పేదల నోరు కొడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద ఆమె పేదలకు అన్నదానం చేశారు. పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమని, టీడీపీ అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్లు పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు కడుపు నింపుతుంటే జగన్‌రెడ్డి ఓర్చుకోలేక పోతున్నాడు

- అమలాపురంలో అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం



అమలాపురం: పేదవాడికి అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని, పేదలకు కడుపు నింపుతుంటే జగన్‌రెడ్డి ఓర్చుకోలేక క్యాంటీన్లపై దాడులకు పాల్పడుతున్నారని అమలాపురం మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మండిపడ్డారు. అమలాపురం రూరల్ మండలం కామానగరువు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ప్రతి పేదవాడికి అన్నం పెట్టాలని, ఎవరూ ఆకలితో ఉండకూడదు అనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదవాడికి రూ.5లకే భోజనం అందించిన ఘనత టీడీపీకే చెల్లిందన్నారు. ఖర్చులతో పేదలకు కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా నిరుపేదల ఆకలి తీరుస్తుంటే, తెలుగుదేశం కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, అన్నా క్యాంటీన్ల మీద దాడి చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, పార్లమెంట్ రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, పార్లమెంట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరు సత్యనారాయణ రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అల్లాడి సోంబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరావు, యెరుబండి వెంకటేశ్వరావు, పార్లమెంట్ తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి అధికారి జయవెంకట లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి మంద గెద్దాయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల మహాపాదయాత్రకు పల్నాడు జిల్లా మద్దతు

- రూ.5 లక్షల విరాళం ప్రకటించిన జీవి ఆంజనేయులు



పల్నాడు: అమరావతి రైతుల మహాపాదయాత్ర 2.0కు పల్నాడు జిల్లా మద్దతు ఉంటుందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవి ఆంజనేయులు స్పష్టం చేశారు. బుధవారం చింతలపూడి గ్రామం వద్ద రైతులను కలిసి యాత్రకు సంఘీభావం తెలిపారు. రాజధాని రైతులకు మద్దతుగా రూ.5 లక్షలు విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల త్యాగాలను చరిత్ర మర్చిపోదని, ఈ దీర్ఘకాలిక పోరాటం ధర్మపోరాటమేనని పేర్కొన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం ఇష్టం లేక రాజధాని అమరావతికి మద్దతు తెలుపుతున్నానని నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి మద్దతు పలికి నేడు అధికారంలోకి రాగానే ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ రాష్ట్రాన్ని బలిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను,మంత్రులను రెచ్చగొట్టి ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడం అత్యంత హేయమన్నారు. అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకునేందుకు అనేక రకాల కుట్రలు చేస్తున్నారని, ఎవరు ఎంత అడ్డుపడిన మహా పాదయాత్ర ప్రభంజనంలో ముందుకు సాగడం ఖాయమన్నారు. రాజధాని అమరావతి పై అధికార పార్టీ పెద్దలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు,రాజధాని అవశ్యకతను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు అమరావతి ప్రాంత రైతులు మహా పాదయాత్ర 2.0కు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# జగన్ పాలన పట్ల ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారు

- టీడీపీలో చేరిన జమ్మలమడుగు వైసీపీ కార్యకర్తలు



జమ్మలమడుగు: జగన్‌రెడ్డి పాలన పట్ల ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దముడియం మండలం, ఎన్. కొట్టాలపల్లి గ్రామంలోని 25 కుటుంబాలు ఆయన సమక్షంలో టీడీపీలో చేరాయి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట శివారెడ్డి, తులసిరెడ్డి, మస్తాన్, , ఫక్రుద్దీన్, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, షఫ్రాక్, ఎలీషా, షేక్ వల్లి, మల్లారెడ్డి, పుల్లారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, బాబు రెడ్డి, బ్రహ్మయ్య, విష్ణు, పెద్దముడియం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# మూడు రాజధానుల నాటకం కట్టిపెట్టాలి

● చరిత్రహీనులుగా మిగలొద్దు జగన్‌రెడ్డి : రెడ్యం




కడప: ప్రజా రాజధాని అమరావతికి నేను వ్యతిరేకం కాదని, అమరావతి రాజధాని కోసం నేను సంపూర్ణంగా మద్దతిస్తున్నానని, ఇల్లు కూడా ఇక్కడే కట్టుకున్నానని అసెంబ్లీ సాక్షిగా ప్రస్తుత ముఖ్యమంత్రి, నాటి ప్రతిపక్ష నేత జగన్‌రెడ్డి ప్రజల్ని నమ్మించి ఇప్పుడు మూడు రాజధానాలు అంటూ డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కడప నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాడు మంగళగిరి నుండి తిరుమల వెంకటేశ్వరస్వామి దేవస్థానం వరకు, నేడు మంగళగిరి నుండి అరసవెల్లి సూర్య దేవాలయం వరకు సాగే అమరావతి రైతాంగ మహాపాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, బ్రహ్మరథం పడుతున్నారని ఇది ప్రజాభిప్రాయం కాదా? అని నిలదీశారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, మూడు రాజధానులపై జగన్, మంత్రులకు నమ్మకముంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆయన సవాల్ విసిరారు. ఉన్న అమావతికే దిక్కులేదని, మూడు రాజధానులు అనడం సిగ్గుచేటన్నారు. రాయలసీమ జిల్లాల నుండి విశాఖపట్నం వెళ్లాలంటే 18 నుండి 20 గంటల సమయం పడుతుందని, ఇది తెలిసే ఇలా మాట్లాడటం రాయలసీమ వాసులను వంచించడం కాదా? అని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా 3 రాజధానుల అంశాన్ని విరమించుకోవాలని జగన్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. ఈ సమావేశంలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరు బాల దాసు, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ జియా ఉద్దీన్, తెదేపా నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, సయ్యద్ మహమ్మద్, తెదేపా జిల్లా బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

● తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు పిలుపు



తిరుపతి: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని లేదంటే నేడు టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు హెచ్చరించారు. నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసినందుకు నిరసనగా నేడు చేపట్టే చలో అసెంబ్లీని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం జనవరిలో ఇస్తానన్న జాబ్ క్యాలెండర్‌పై జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, ఎస్ .ఐ మరియు కానిస్టేబుల్ నియామకాల కోసం నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను నిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన మోసపూరిత హామీలను విస్మరించినందుకే నిరుద్యోగులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తున్నామని రవినాయుడు హెచ్చరించారు. చలో అసెంబ్లీకి నిరుద్యోగులు అందరూ వేలాదిగా అసెంబ్లీకి తరలిరావాలని కోరారు. ప్రభుత్వం మరియు పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చలో అసెంబ్లీ నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగుల పక్షాన నేడు చేపట్టే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు హేమంత్ రాయల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్మోహన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పీ శ్రీనివాసులు, తెలుగు యువత తిరుపతి నియోజవర్గ అధ్యక్షులు కరణం సందీప్, శ్రీరామ్, సుభాష్, సంతోష్ రెడ్డి, సతీష్ ,జెడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు జగన్‌రెడ్డి మోసం : గద్దె రామ్మోహన్‌రావు

● కొద్ది మందికే ప్రభుత్వ పథకాలు... భారాలు మాత్రం అందరిపై వేస్తున్నారు



విజయవాడ: వైకాపా ప్రభుత్వం రజక కుటుంబాలకు వందలో 30 కుటుంబాలకు మాత్రమే ఆసరా ద్వారా రూ .10 వేలు వేసి, రాష్ట్రంలోని రజక కుటుంబాలందరికీ కూడా ఇచ్చేశామంటూ ప్రకటలను ఇన్నూ ముఖ్యమంత్రి జగన్ రజకులను మోసం చేస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మండిపడ్డారు. బుధవారం ఉదయం 22వ డివిజన్ కృష్ణలంక గంగానమ్మ గుడి వద్ద ఉన్న దోభీఖానా ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం ఉపాధి చేసుకునేందుకు వీలుగా ఎం.సంజీవ్‌కు రూ. 20 వేలు విలువ చేసే ఇస్త్రీ బండి, ఈడే దుర్గకు రూ. 25 వేలు విలువ చేసే టిఫిన్ బండి, మద్దిల చిట్టెమ్మకు రూ. 15 వేలు విలువ చేసే తోపుడు బండిని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తన సొంత నిధులతో అందజేశారు. గతంలో బి.సి కార్పొరేషన్ ద్వారా రజకులకు సబ్సిడీతో కూడిన రుణాలను రూ .2 లక్షల వరకు అందించారని వాటిని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ ఆపివేశారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 3 సంవత్సరాలలో ఏ ఒక్కరికైనా సబ్సిడీతో కూడిన రుణాలు అందించారా? అని ప్రశ్నించారు. జగన్ 2019 ఎన్నికల ప్రచారంలో నవరత్నాలు ఇస్తానని మ్యానిఫెస్టోలో పెడితే గతంలో అమలవుతున్న పథకాలకు అదనంగా నవరత్నాలు ఇస్తారని అందరూ అనుకుంటే జగన్ మాత్రం నవరత్నాలకే పరిమితమయ్యారన్నారు. లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉంటే కేవలం కొద్ది మందికి మాత్రమే పథకాలు అమలు చేసి ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి బాదుడుకి ప్రతి కుటుంబంపై దాదాపు 1.10 లక్షల వరకు భారం పడుతుందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో రెండు సార్లు డిఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇస్తే, జగన్ డిఎస్సీని రద్దు చేయడం దారుణమన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్నారని, ఆ యువతను కొందరు వైకాపా నాయకులు గంజాయికి అలవాటు చేసి వారి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పలిశెట్టి అన్నారావు, పెద్ది అన్నారావు, గజ్జలకొండ కృష్ణ, జానా ధానేష్, ఇజ్జి మహేష్, బాలబొమ్మ రంగారావు, గొర్ల గోవింద్, కొండేటి వెంకట్రావు, మద్ది మాధవి, శాంతొటి శారధ, మెరుగుమాల పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షాదీ తోఫాకు చదువుతో ముడిపెట్టడం సరికాదు : రామమునిరెడ్డి



వేంపల్లె: ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నుంచి అమలు చేయనున్న షాదీ తోఫాకు చదువుతో ముడి పెట్టడం సరికాదని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వధూవరులు విద్యావంతులు అయి ఉండడం మంచిదేనని, అయితే ముస్లిం మైనార్టీల్లో ఎక్కువ మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారేనని దీని ఫలితంగా వారిలో నిరక్షరాస్యత ఎక్కువ అని చెప్పారు. వైకాపా ప్రభుత్వం మైనార్టీల పట్ల చిత్తశుద్ధి చూపక పోవడం శోచనీయం అన్నారు. షాదీ తోఫాకు నిబంధనలు పెట్టి లక్ష రూపాయల ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి పాలనలో ఎలాంటి నిబంధనలు పెట్టలేదని వివాహం చేసుకొన్న ప్రతి ముస్లిం మైనార్టీ మహిళలకు షాదీ తోఫాను ఇవ్వడం జరిగిందని చెప్పారు. షాదీ తోఫాకు వధువు, వరుడు ఇద్దరు 10వ తరగతి చదివి ఉండాలని నిబంధన పెట్టడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. సిఎం జగన్ ఈ విషయంలో పునరాలోచన చేయాలని సూచించారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

● ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు: చాలీచాలని జీతాలతో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో తీవ్ర అవస్థలు పడుతున్నామని నూజివీడు మున్సిపల్ 29వ వార్డులోని ప్రజలు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వద్ద తమ గోడు వెల్లబోసు కున్నారు. బుధవారం మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్యాస్, కరెంట్ చార్జీలు, నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్యులు తీవ్ర అవస్థలు పడుతున్నామని మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన అందడం లేదని, త్రాగునీరు కూడా ఒకటి రెండు బిందెలు మాత్రమే వస్తున్నాయని ముద్దరబోయిన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ అంతర్గత రహదారులు తదితరాలను ప్రజలకు ఏర్పాటు చేయాల్సిన అవసరం మున్సిపాలిటిదేనన్నారు. దీనిపై టిడిపి తరపున నిరంతరం పోరాడుతామని, ప్రజలు కూడా తమకు మద్దతు ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీలో టిడిపి హయాంలో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని, తిరిగి వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు తమకు పెన్షన్ రావడంలేదని ముద్దరబోయిన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ పెన్షన్ విషయమై కమిషనర్ దృష్టికి వార్డు సచివాలయం దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్ వచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానిక టిడిపి నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్,ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పందేటి చిన్న కోటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి కాటూరి దుర్గాప్రసాద్, షేక్ లాలు,పాదం సత్యనారాయణ, కందుపల్లి చేన్నారావు, తలపంటి రాజశేఖర్, యార్లగడ్డ ప్రసాద్, దాసరి స్వామి ,వేమూరి కృష్ణ రావు,దారుగ జగదీష్ (బుడ్డీ), రాయి రంగారావు, షేక్ సుభాని, కొలుసు శివ, వేమారెడ్డి రామరాజు, షేక్ మీర్జావాలి, ముళ్ళపూడి రామారావు, చలమాల కిరణ్ కుమార్, షేక్ మునాఫ్, తురక మాణిక్యాలరావు ,నల్లి బోయిన కోటేశ్వరావు,జూద్రు గణేష్ కుమార్,జూటూరు జగదీష్, సర్వేశ్వరావు, చెన్నా ,నంద్యాల దుర్గారావు, కాటూరి నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి జోగి రమేష్‌కు మతి భ్రమించింది

● పెడనలో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టీడీపీ శ్రేణులు



పెడన: మంత్రి జోగి రమేష్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, అనంబద్ధ ప్రేలావనలు చేనస్తా విద్వేషాలు పెంచే విధంగా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం పెడనలో మహాత్మ గాంధీ విగ్రహము వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జోగి రమేష్ భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, వైఎస్ఆర్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మెప్పు కోసం అడ్డదారులు తొక్కి ప్రజలను, ప్రభుత్వ వ్యవస్థలను, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, శలపాటి వీర ప్రసాద్, కునపురెడ్డి వీరబాబు, పెడన జెడ్పీటీసీ వెంకట నగేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు శీరం ప్రసాద్, బొర్రా కాశీ, పార్లమెంట్ కమిటీ నాయకులు ఉమ్మిడి సెట్టి శ్రీరామమూర్తి, కాసగాని శ్రీను, అంగర రంగనాథ్, సింగంసెట్టి శ్రీను, రాష్ట్ర టీడీపీ నాయకులు ధన శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరాన్ని జగన్ సర్వనాశనం చేశాడు

● వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి : పల్లె రఘునాథ్‌రెడ్డి



పుట్టపర్తి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జీవనాడైనా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండల కేంద్రంలో బుధవారం అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను టీడీపీ చేపట్టిందని దాన్ని ప్రభుత్వం కొనసాగించేలా వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అన్న క్యాంటీన్లను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని వైసీపీ ప్రభుత్వానికి హితవు పలికారు. పేదల ఆకలిని టీడీపీ తీరుస్తుంటే ఓర్చుకోలేని జగన్ ప్రభుత్వం ప్రజల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తూ దుర్మార్గపు చర్యకు పూనుకున్నాడని మాజీ మంత్రి పల్లె మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు చేసింది నిల్ ప్రచారం మాత్రం ఫుల్ అని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. వైసిపి పాలనతో ప్రజలు బాగా విసిగిపోయారని, 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడి పోవడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పల్లె ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ రాక్షస పాలనకు చమర గీతం పాడాలని ప్రజలను కోరారు. పేద ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంటే భవిష్యత్‌లో జగన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, టీడీపీ నాయకులు పీట్ల సుధాకర్, తుమ్మల మహబూబ్ బాషా, జాకీర్, బోరు రమణ, నిజాం, సర్పంచ్‌లు నాగేంద్ర, శంకర్ రెడ్డి, ఎంపిటిసి శీన, అరిఫ్, శివారెడ్డి, షాను, షబ్బీర్, నాగరాజు, జయచంద్రారెడ్డి, నల్లపురెడ్డి, కంచి సురేష్, కొత్త సుధాకర్ రెడ్డి, అంజినప్ప, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, ఈర్షద్, గిరి, పీట్ల మనోహర్, సుధాకర్, చంద్ర, మధుసూదన్ రెడ్డితో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలి

● శ్రేణులకు తెనాలి శ్రావణ్‌కుమార్ పిలుపు



గుంటూరు: ప్రభుత్వ అరాచక పాలనపై గ్రామాల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలని, జగన్‌రెడ్డి బాదుడుపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని శ్రేణులకు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని శ్రావణ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

మార్కాపురం: జగన్‌రెడ్డి హయాంలో ప్రతివర్గం అన్యాయానికి గురైందని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ నేత కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నియోజకవర్గంలో పొదిలి మండలంలోని కాటూరివారిపాలెంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలపై ఏ విధంగా కక్ష కట్టి ప్రజల నుండి రకరకాల పన్నుల రూపంలో దోపిడీ చేస్తున్నారో సవివరంగా వివరించారు. పేదలను దోచుకుంటున్న జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ పాలన

● నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



బాపట్ల: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు సమస్యలు గురించి ప్రజలకు వివరిస్తూ బుధవారం పిట్లవానిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖాజీపాలెం గ్రామంలో నియోజకటవర్గ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనకబడిందని, అభివృద్ధి కుంటుపడి యువతకు ఉపాది లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా పథకాలు ఇవ్వడం కాదు ఉన్నవారికే రద్దు చేస్తున్నారు. అనేక నిబంధనలు పెడుతూ పేద సామాన్య వర్గాల ప్రజలను అనేక ఇబ్బందులు పెడుతున్నారు. గడపగడపకు అంటూ సమస్యలు పరిష్కరించడానికి వస్తున్నారా లేక సమస్యలు సృష్టించడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల పనులతో సంక్షేమ పథకాలు ఇస్తున్నారు అలాంటప్పుడు ఈ పార్టీ వాళ్లకు ఇచ్చాము, ఆ పార్టీ వాళ్లకు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో ముద్దులు పెట్టి చెప్పిన మద్యపాన నిషేధం హామీ ఏమైంది జగన్ రెడ్డి? నాసిరకం మద్యంతో మీ జేబులు నింపుకొంటున్నారని మండిపడ్డారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి తగిన బుద్ధి చెప్పాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరాజు, అప్జల్ సాంబరాజు, నరేంద్ర, రమేష్, జీవరత్నం, గ్లోరియనెట్ రత్నబాబు, రాజక్ డేవిడ్, సంతోష్, చిట్టెమ్మ, నాని, రవి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు మోపుతూనే ఉన్న జగన్‌రెడ్డి

● చీమకుర్తిలో బి.ఎన్.విజయకుమార్ అధ్వర్యంలో బాదుడే బాదుడు



చీమకుర్తి: ప్రజలపై జగన్ బారాల బాదుడే...బాదుడు కొనసాగుతోందని సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బి.ఎన్. విజయ్‌కుమార్ మండిపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు తగ్గించాలని కోరుతూ చీమకుర్తి పట్టణంలో 12,13వ వార్డులో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రజలపై భారాలు మోపుతూనే ఉందన్నారు. చంద్రబాబు హయాంలో పండుగలకు కానుకలు ఇస్తే వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ బాదుడు బాదేస్తున్నాడన్నారు. బాదుడు ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. పెంచిన ధరలు తగ్గించే వరకు టీడీపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరియు పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, 12వ వార్డ్ కౌన్సెలర్ గోరంట్ల అంజనీ రామకృష్ణ, 13వ వార్డ్ కౌన్సెలర్ గొల్లపూడి రమాదేవి కోటేశ్వరరావు, మరియు పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ వార్డ్ కౌన్సెలర్లు, టీడీపీ మహిళలు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



NTR TRUST
WE WORK THE TALK!

Nutriful

# న్యూట్రిఫుల్

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం,
వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై
సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

న్యూట్రిఫుల్ యాప్‌ని
డౌన్‌లోడ్ చేసుకోవడానికి
స్కాన్ చేయండి

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

డైట్ ప్లాన్
ఫిట్‌నెస్ ప్లాన్
న్యూట్రాస్యూటికల్స్ సలహాలు
జీవనశైలి మార్పులు

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు
**+91 888 111 0468**
కి వాట్సాప్ చేయండి